306540
17-9-84

స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మరొక గొప్ప తయారి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

పరిమార్చిడి యంత్రం
పదిన వద్దలంతో రూపొందించిన ప్యాడి ట్రెడ్‌తో 8 మంది కూలీల సహాయంతో గంటకు 8 నుండి 10 బస్తాల ధాన్యము మార్చవచ్చును. గడ్డి చిక్కబడి, ధాన్యము శుభ్రముగా వచ్చును. 5 HP మోటార్ చేగాని లేదా ఇంజన్ చేగాని నడుపవచ్చును.
తయారు చేయువారు: కర్షక్ ఇండస్ట్రీస్
శక్తినగర్ - లాల్ బర్వా, హైదరాబాద్-500253
ఫోన్: 51680 & 56038

ANDHRA PATRIKA- Regd. No. H/HD 221 - Licenced to post Without prepayment - హైదరాబాదు - సోమవారం - 17-9-1984 - సంపుటం 71 - సంచిక 166 - పుటలు: 8 - వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

రామారావు ఉద్యమానికి చారిత్రాత్మక విజయం

నెల్లాళ్ళపాటు రాష్ట్రంలో సాగిన రాజకీయ పరిమాణామాలకు రాష్ట్ర గవర్నర్ భరతవాక్యంపలికారు. మళ్లీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించమని ఆయన శ్రీ ఎన్. టి. రామారావును ఆహ్వానించారు, ఆయన అంగీకరించారు. తొలగించబడిన ఒక ప్రభుత్వం మళ్లీ ప్రజా ఉద్యమం ద్వారా అధికారంలోకి రావడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. 20-వ తేదీ శాసనసభ సమావేశంలో బలపరీక్ష జరుగుతుందని అందరూ భావిస్తున్న సమయంలో హఠాత్తుగా ఈ పరిణామం సంభవించింది.

ఆదివారం ఉదయం అనుకోకుండా ఈ సంచలనం ప్రారంభమైంది. రాష్ట్రమంత్రివర్గం సమావేశం జరగడం, ఆ తరవాత శ్రీ నాదెండ్ల భాస్కరరావు గవర్నర్‌ను కలుసుకోవడంతో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆ తరువాత వెంట వెంటనే ఇతర పరిణామాలన్నీ జరిగిపోయాయి. శ్రీ భాస్కరరావుకి గవర్నర్ ఇచ్చిన గడువు శనివారంతో పూర్తయింది. ఈ గడువులోగా ఆయన శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోలేకపోవడమే గవర్నర్ నిర్ణయానికి కారణమని భావిస్తున్నారు. ఈ నిర్ణయం గురించి తెలియగానె ఎన్టీఆర్ వర్గంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఎన్టీఆర్ అభిమానులు మిఠాయిలు పంచుకున్నారు. ఇది ప్రజలు సాధించుకున్న ఘన విజయమని శ్రీ ఎన్. టి. రామారావు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ ఎన్.టి.ఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబరు 16: శ్రీ ఎన్. టి. రామారావును కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ డా. శంకర్‌దయాల్ శర్మ నేటి మధ్యాహ్నం ఆహ్వానించారు.

నెల రోజులపాటు కొనసాగిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రభుత్వం రాజీనామా చేసింది.

గవర్నర్‌తో శ్రీ ఎన్. టి. రామారావు దాదాపు అరగంటసేపు చర్చలు జరిపిన తర్వాత రాజ్‌భవన్ నుండి బయటకు వస్తూ రాజ్ భవన్ బయట వేచి ఉన్న విలేఖరులకు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గవర్నర్ తనను ఆహ్వానించారనీ తాను ఆహ్వానాన్ని అంగీకరించానని చెప్పారు.

శ్రీ భాస్కరరావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారని శ్రీ రామారావు చెప్పారు.

ఈ వార్త బయటగానే రాజ్‌భవన్ వద్ద గుమిగూడిన శ్రీ ఎన్. టి. ఆర్. అభిమానులు "ఎన్. టి. ఆర్. జిందాబాద్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

శ్రీ రామారావు వెంట ఆయన సోదరుడు శ్రీ నందమూరి త్రివిక్రమరావు సినీ నిర్మాత శ్రీ యు. విశ్వేశ్వరరావు రాజ్ భవనకు వచ్చారు.

శ్రీ ఎన్. టి. రామారావు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర అదివారం మధ్యాహ్నం 12.10 గంటలకు రాజ్ భవన్ చేరుకొన్నారు.

అనంతరం గవర్నర్‌తో వారు 12.15 గంటలనుండి చర్చలు జరిపారు.

ఇదిలా ఉండగా, ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఆత్మసమర మంత్రివర్గ సమావేశాన్ని జరిపారు. మంత్రి వర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి, పత్రులను వెంటనే విడుదల చేయాలని శ్రీ భాస్కరరావు సమాధాన మిచ్చారు.

పదుపురు మంత్రులు రాజ్‌భవన్‌కు వెళ్ళి గవర్నర్‌ను కలసి తమ రాజీనామా పత్రాలను సమర్పించారు. గవర్నర్‌ను కలసిన తర్వాత, వారు విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ ఎన్. టి. ఆర్, వద్ద బందీలుగా ఉన్న శాసన సభ్యులను వెంటనే విడుదల చేయాలని శ్రీ భాస్కరరావు సమాధాన మిచ్చారు.

బలపరీక్షకు గడువు నిర్ణయించిన తర్వాత, వారు ఇవ్వనుని గవర్నర్ అడిగారా అని విలేకరులు ముఖ్యమంత్రిని అడగ్గా, ఒక విలేకరి "మీ ఇష్టం వచ్చింది చేసుకోండి" అని అన్నారు అని శ్రీ భాస్కరరావు సమాధాన మిచ్చారు.

సంపాదకీయం:

హఠాత్ పరిణామం

సుమారు ఒకనెల రోజులుగా రాష్ట్ర రాజకీయాలలో ఏర్పడిన సంక్షోభం యొక్క స్వరూపం హఠాత్తుగా మారిపోతోంది. శ్రీ నాదెండ్ల భాస్కరరావుని రాజీనామా చేయమనిచెప్పి గవర్నర్ శ్రీ శర్మ మళ్ళీ శ్రీ రామారావునే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని ఆహ్వానించారు ఈ పరిణామం అందరినీ సంభ్రమాశ్చర్యాలలో ముంచి వేసినట్లు ఉంది తెలుగుదేశం పార్టీలో చీలికవచ్చిందనీ, శ్రీ రామారావు తమ మెజారిటీని కోల్పోయారనీ నిర్ణయించి అప్పటి గవర్నర్ శ్రీ రాంలాల్ శ్రీ రామారావుని ముందు రాజీనామాచేయమని, ఆయన ఒప్పుకోక పోవడంతో ఆయనని బర్తరఫ్ చేశారు. శ్రీ భాస్కరరావుకి తమమెజారిటీని నిరూపించుకోవటానికి నెల రోజులు గడువు యిచ్చారు. దీనంతటి వెనుక కాంగ్రెస్(ఇందిర) పార్టీవారి హస్తం వున్నదని అనుకోనివారు వుండరు. శ్రీమతి గాంధి తమకి తెలియకుండా శ్రీ రాంలాల్ వ్యవహరించారంటే కూడా నమ్మశక్యం కాకుండా వున్నదని అనుకున్నవారే ఎక్కువ మంది వుంటారు.

గడువుతేదీముందు శాసనసభ సమావేశం మొదలయింది. కాని గందరగోళం అధికం అయి బలాబల ప్రదర్శనకి అవకాశమే లేకపోయింది. శ్రీ భాస్కరరావుకి కావలసినంత బలం లేకపోవడం చేతనే యిలాగ జరుగుతోందన్న అభిప్రాయం అందరికీ కలిగింది. శ్రీరామారావు బర్తరఫ్ ఫలితంగా ప్రతిపక్షాలవారి నిరసన ప్రదర్శనలు రాష్ట్రములోనే కాకుండా. దేశం అంతటా బాగా జరుగుతూ వచ్చాయి. పరిస్థితులు చెప్పలేనంతగా అయోమయం అయిపోయాయనిపించే తరుణంలో కథ బాగా అడ్డం తిరిగిపోయింది. గవర్నరు శ్రీ శర్మ శ్రీ రామారావుకే తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని కలిగించారు. ఇది శ్రీ రామారావు సాధించిన అద్భుతమైన విజయాలలో రెండవది అనక తప్పదు. పరిపాలన విషయంలో, పార్టీలో చీలిక విషయంలో బయటపడిన కొన్ని యదార్థాలని గుర్తించి ఆయన తమ విజయాన్ని సద్వినియోగం చేసుకుంటారనటంలో సందేహంలేదు. శ్రీమతి గాంధి కూడా యదార్థాలని గుర్తించి ఈ నిర్ణయం తీసుకోవడం చిన్నవిషయం ఏమీకాదు. గవర్నర్ పాత్ర ఎన్నోరకాల వివాదాలకి వస్తువు అవుతోంది. గవర్నర్ అధికారాలని నిర్ణయించేందుకు ఒక సదవకాశం ఏర్పడుతోంది. ఒక పెద్ద రాజకీయ సంక్షోభం ఎవరూ ఎదురుచూడనీ విధంగా పరిష్కారం అయింది. ఇందులో పాల్గొన్న వారందరూ గతాన్ని మరచిపోయి వ్యవహరించగలరని ఆశించాలి. ఒక పెద్ద గెలుపుని సాధించిన శ్రీ రామారావు అభినందనీయులు.

ప్రమాణ స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 16: రాష్ట్ర గవర్నర్ డా. శంకర్‌దయాల్ శర్మ ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్. టి. రామారావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రితో బాటు ఎనిమిది మంది కేబినేట్ మంత్రులుగా ప్రమాణం చేశారు.

వీరు శ్రీయుతులు:
శ్రీనివాసులు రెడ్డి
మహేంద్రనాథ్
ఆనందగజపతిరాజు
జానా రెడ్డి
రామకృష్ణుడు
షకీర్
వెంకటరామయ్య
శ్రీమతి ప్రతిభాభారతి

శ్రీ కరణం రామచంద్రరావు అస్వస్థతగా ఉండటం వలన ఆయన అక్కడకు వెళ్ళడం వల్ల శ్రీ రామచంద్రరావు మంత్రిగా ఈ రోజు ప్రమాణం చేయలేదు.

మంత్రి శ్రీ ఆనంద గజపతిరాజు ఆంగ్లంలో ప్రమాణ స్వీకారం చేయగా ముఖ్యమంత్రితో మిగిలిన మంత్రులంతా తెలుగులోనే ప్రమాణ, స్వీకారాలు చేశారు.

రాష్ట్రప్రభుత్వ ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ బి. ఎన్. జయసింహ మంత్రులపేర్లు చదవగా, వారు ఒక్కొక్కరు వచ్చి ప్రమాణాలు చేశారు.

శ్రీ రామారావు చైతన్యరథంపై ఎక్కి రాజ్‌భవన్‌కు వచ్చారు. రామకృష్ణా స్టూడియోనుండి రాజ్‌భవన్ వరకు రోడ్డుకు ఇరువైపులా వేలకొద్దీ జనంతమకు హర్షాతిరేకులను వ్యక్తం చేశారు.

శ్రీ రామారావు రాజ్ భవన్‌లోని దర్బార్ హాలులోకి ప్రమాణస్వీకారం చేసేందుకు రాగానే ఆ హాలులోని వారు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేసి "ఎన్. టి. ఆర్. జిందాబాద్" అంటూ పిడికిళ్లెత్తి నినాదాలు చేశారు.

ముఖ్యమంత్రిగా శ్రీ రామారావు ప్రమా

[6 వ పేజీ చూడుడు]

20నే అసెంబ్లీ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 16: "ఇది 70 కోట్ల భారత ప్రజాస్వామ్యం. అందులో ఒక భాగమైన ఆరుకోట్ల ఆంధ్రుల ప్రజాస్వామ్యానికి చెందిన ఘన విజయం" అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేసిన పిదప రాజ్‌భవన్ గెస్ట్‌హౌస్‌లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆరాడు తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిందని, 9 నెలలోనే ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఒక ఘట్టమైతే ఈనాడు ప్రజా వ్యతిరేక శక్తులపైన, పార్టీ పిరాయింపు దారులపైన ప్రజలిచ్చిన చీదుతతో ఘన విజయాన్ని సాధించిన మరో ఘట్టం ఇది అని అన్నారు.

శాసన సభ సమావేశం నిర్ణయించిన ప్రకారం యథావిధిగా సాగుతుందని పంతాప తీవ్రతం తర్వాత స్పీకర్ ఎన్నిక జరుగుతుందని, గవర్నర్ నిర్ణయించిన గడువుకంటే ముందుగానే శాసన సభలో తమ మెజారిటిని రుజువు చేసుకుంటామని ఆయన ప్రకటించారు.

శ్రీ రామారావు జవాబునిస్తూ, మరో నలుగురు మంత్రులు అతి త్వరలో ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. ఆ రెండవ విడతలో ఎంతమంది మంత్రులు ఉంటారని అడగ్గా, "మీరే చూద్దురుగాని" అని ఆయన చిరునవ్వుతో అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ భాస్కరరావు వర్గంలోని శాసన సభ్యులు మీ వర్గంలో చేరదలిస్తే చేర్చుకుంటారా అని అడగ్గా అది తర్వాత విషయమన్నారు.

శ్రీ కరణం రామచంద్రరావుగారి అస్వస్థత కాలధర్మం చెందినందున ఆయన ఈరోజు మంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యలేదని, రెండవ విడతలో ఆయన ప్రమాణం చేస్తారని శ్రీ రామారావు తెలిపారు.

శ్రీ రామారావు ఇలా అన్నారు. 'ఇది 70 కోట్ల భారత ప్రజాస్వామ్యం అందులో భాగమైన ఆరుకోట్ల ఆంధ్రుల ప్రజాస్వామ్యానికి చెందిన ఘన విజయం ఈ ఘన విజయంలో వారితో నేను పాలు పంచుకొంటున్నాను.'

'ఇదికేవలం భారతదేశ రాజ్యాంగ విధానాన్ని ప్రజాస్వామ్య విధానాన్ని పరి

[6 వ పేజీ చూడుడు]

కళాప్రపూర్ణ అక్కినేని నటించిన
సెప్టెంబర్ 20 విడుదల!
దాసరి నారాయణరావు



దాసరి పద్మ సమర్పించు
తారకప్రభు ఫిలింస్
జస్టిస్ చౌదరి
కె.బసవయ్య. రమేష్ నాయుడు. సెల్వరాజ్ భాస్కరరాజు. కృష్ణ. కమల్ తేజ్
LAKSHMI PUBS.

సి. పి. డబ్ల్యు. డి., హైదరాబాద్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులు చేయుటకై సెంట్రల్ పి. డబ్ల్యు. డి. నకు చెందిన అనుమతింపబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి, మరియు ఎం. ఇ. ఎస్/కాట్స్ పి డబ్ల్యు డి క్లాస్ I లేదా పి& టి (సివిల్) యొక్క సరియైన జాబితాలో గలవారి నుండి మరియు పేరుపొందిన రజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి అయితే టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. III, సెంట్రల్ పి. డబ్ల్యు. డి., సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001 వారు తేదీ 28-9-84 మ. 3 గంటల వరకు తిరిగి కోరబడుతున్నవి.

పనుల నెం.	పని పేరు	టెండర్ ఖరీదు	అంచనా విలువ	ధరావతు సొమ్ము	కాల పరిమితి
	దామంజాపూర్, హైదరాబాదు వద్ద ఎ.టి.ఐ. పవర్ ఎలక్ట్రానిక్స్‌నకు గాను రెసిడెన్షియల్ మరియు నాన్-రెసిడెన్షియల్ బిల్డింగ్స్ నిర్మించుట-సైటును అభివృద్ధి పరచుట మరియు బిల్డింగ్ సర్వీసులు, వాటర్ హెడ్: 20 మీటర్ల ఎత్తుతో 90,000 లీటర్ల కెపాసిటీ గల ఆర్.సి.సి. వాటర్ హెడ్ ట్యాంకు నిర్మించుట.	రు. 25/- +ఎస్‌టి	88,015	2200	6 (ఆరు) నెలలు

టెండర్లు అదే రోజున మ. 3-30 గం.కు తెరువబడును. ధరావత్తు సొమ్ము మిగతా బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డిపాజిట్ చేసి వచ్చిన చలాన రసీదును టెండరుతోపాటు సమర్పించవలెను లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే గ్యారంటీ ఇవ్వబడిన ఏదైనా షెడ్యూల్డు బ్యాంకు నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. III. సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాద్ వారి పేర్న డిపాజిట్ యత్‌కార్ రసీదు రూపంలో డిపాజిట్ చేయవలెను.

టెండరు ఫారంలు మరియు టెండరుఫారములకై రూ. 25/- మరియు అమ్మకపు పన్ను (తిరిగి ఇవ్వబడదు) చెల్లించి అవాయం పన్ను క్లియరెన్సు సర్టిఫికేట్ వాటిని పర్చి, ఈ ఆఫీసు నుండి ఏ పని రోజునైనను తేదీ 26-9-1984 సా 4.00 గం. వరకు పొందవచ్చును.

గత మూడు సంవత్సరాలలో ఒక్కొక్కటి రూ. 3 లక్షల (రూపాయలు మూడు లక్షలుమాత్రం) విలువగల ఇదువంటి స్వభావం గల కనీసం రెండువనులను పరికాలంలో సంతృప్తికరమైగా నిర్వహించినట్లు సరియైన అధికారి నుండి అర్హతసూచక విదర్శనమును జాబితా సర్టిఫికేట్‌లు ఎ.సి.డబ్ల్యు.డి కి చెందని కాంట్రాక్టర్లు టెండర్ పారములు జారీ చేయబడును.

పైన చెప్పిన విధముగా ధరావత్తుసొమ్ము డిపాజిట్ చేయని కాంట్రాక్టర్లు టెండర్లు అర్హతంగా నిరాకరించబడును.

తప్పక తప్పక
పత్రిక కలువబాల చదవండి

RESULT
ఆంధ్రలక్ష్మి
వారం వారి లాటరి
ప్రతి ఆదివారం డ్రా టిక్కెట్ వెల రు. 1/-

16-9-1984నాడు హైదరాబాదులో న్యాయమూర్తుల సమక్షంలో జరిగిన అయిదవ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి (1) రూ. 1,00,000 CO 120312

కన్సోలేషన్ బహుమతులు (2) రూ. 1000 ఒక్కొక్కటి.
CM 120312 CR 120312

రెండవ బహుమతులు (8) రూ. 10,000 ఒక్కొక్కటి. (అన్ని సీరీసులలో ఈ క్రింది ఆఖరు 5 అంకెలతో అంతమగు అన్ని టిక్కెట్లకు)
CM 26826 CO 86380 CR 25501

3 వ బహుమతి (300) రూ. 500 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 5 అంకెలతో అంతమగు టిక్కెట్లకు)

85101	97907	26513	68439	34271
28125	23123	81667	90612	86551

4 వ బహుమతి (300) రూ. 50 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 4 అంకెలతో అంతమగు టికెట్లకి)

1496	2482	3661	8105	4140
7784	5718	9613	1163	6893

5 వ బహుమతి (3000) రూ. 20 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 4 అంకెలతో అంతమగువాటికి)

8790	3741	3740	0056	0029
2438	5309	3120	2240	6348

6 వ బహుమతి (30,000) రూ. 10 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది ఆఖరు 3 అంకెలతో అంతమగు వాటికి.

015	177	296	374	480
557	632	794	877	930

7 వ బహుమతి (30,000) రు. 5 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లలో ఈ క్రింది 3 అంకెలతో అంతమగు వాటికి.

095	113	245	370	431
569	685	770	804	939

విక్రయదారుల బహుమతి (36,000) రూ. 10 ఒక్కొక్కటి (4 వ, 5, 6 వ బహుమతుల కౌంటర్ పాయిల్స్ పై)

విక్రయదారుల బహుమతులు (30,000) రు. 5 ఒక్కొక్కటి (7 వ బహుమతుల కౌంటర్ పాయిల్స్‌పై).

తదుపరి డ్రా 23-9-84 మొదటిబహుమతి రు.1,00,000

ఆంధ్ర మహిళా సభ హాలు, విద్యానగర్, హైద్రాబాదు వద్ద జరుగును

టిక్కెట్లు గలవారు వలిశాలను అధికారిక కాపీలో చూసుకోవలసి వదిగా కోరబడుతున్నారు. ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

CHANDRA AGENCIES FOR PROSPERITY
అర్డనైజింగ్ ఏజంట్లు: చంద్రా ఏజన్సీస్
H.O.: 17, హోటల్ కాంటినెంటల్ అనెక్స్,
రీగల్ బిల్డింగ్, న్యూఢిల్లీ. ఫోన్: 312202, 311208
బ్రాంచీలు: పార్క్‌లేన్ (గాంధీవిగ్రహంఎదుట) సికింద్రాబాద్
& గుప్తా లాడ్జి, కె. జి. రోడ్, బెంగుళూరు.

(సం) కన్వీనర్, ఆంధ్ర మహిళా సభ రాఫిల్ కమిటీ,
యూనివర్శిటీ రోడ్, హైదరాబాద్-500044.



విజయవాడలో జరిగిన అంతర్జాతీయ షటిల్ టోర్నమెంట్‌లో పైటిల్ సాధించిన ఉదయ కపాడియా రవికుంటేలను, వారికి బోటీపడిన సయద్ మిర్జా, ఎల్. డి. పాలను చిత్రంలో చూడవచ్చు.

రుణపులో బలం నిరూపించనందుకే నాదెండ్ల రాజీనామా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 16:

శ్రీ నాదెండ్ల భాస్కరరావు మంత్రివర్గం సరిగ్గా నెలరోజులు అధికారంలో ఉంది. నెల రోజుల్లో శాసనసభలో తన బలాన్ని నిరూపించుకోడానికి ఆయనకు అవకాశాన్నిచ్చి గవర్నర్ శ్రీ రాంలాల్ ఇచ్చిన గడువు నిన్నటితో పూర్తయింది. తీవ్ర వత్తిడిలో ఆయన శాసనసభ సమావేశపరిచినా, బలాన్ని నిరూపించుకోలేకపోయినందున గవర్నర్ శ్రీ శంకర్‌దయాల్‌శర్మ నేటి ఉదయం శ్రీ భాస్కరరావును రాజీనామా చేయవలసిందిగా కోరినట్లు తెలిసింది.

శ్రీ భాస్కరరావు ముఖ్యమంత్రిగా కొనసాగడం ఎంత హడావుడిగా జరిగిందో, అంతకన్నా ఎక్కువ హడావుడిగా ఆయన పదవికి రాజీనామా చేయవలసి వస్తోంది. ఆయన పదవికి రాజీనామా చేయడం ఖాయమని తెలిసిన తీర్మానాన్ని కూడా శాసన సభ వరకే కలిగించ లేకపోయింది దీనిపై శాసనసభ సభ్యుడు శ్రీ ఎం. బాగారెడ్డి తమ పదవికి రాజీనామా చేశారు.

తర్వాత శాసనసభలో సీనియర్ సభ్యుడు శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ శాసనసభ సభ్యులుగా గవర్నర్ విశ్వసించడాన్ని శాసన సభలో అల్లరిచేసిన వ్యక్తిని శాసనసభ సభ్యునిగా విశ్వసించడం దారుణమైన విషయమని శ్రీ రామారావు వర్గం విచారం తెలిపి, ఆయన స్థానే కొత్త స్పీకర్ ఎన్నిక జరగాలని కోరారు.

శ్రీ రామారావు తమ ఉద్యమాన్ని ఎంతో పట్టుదలతో, విజయాన్ని సాధించే వరకు పట్టువదలని విక్రమార్కుడిలా సాగించారు. ఆయన ప్రతిరోజు గవర్నరుకు తన బలాన్ని వివరిస్తూ లేఖలు వ్రాశారు.

ఆయన అమెరికాలో బైపాస్ సర్జరీ చేయించుకొని హైదరాబాదు తిరిగి వచ్చిన వెంటనే రాజకీయ సంక్షోభం ఏర్పడటంతో ఆయన్ను నాలుగునెలలపాటు విశ్రాంతితీసుకోమనిడాక్టర్లు ఇచ్చినసలహాను కూడా పాటించకుండా వైద్యసహకారంపై రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పర్యటించి, బహిరంగ సభలు జరిపి, ఉద్రేకపూరితమైన ఉపన్యాసాలిచ్చారు.

ఈనెల 20 వ తేదీన శాసనసభ సమావేశం జరగబోతోంది. అయితే తుదిగా ఈ హఠాత్ పరిణామం జరిగింది.

కళింగ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం: ముగ్గురి మృతి

జబల్‌పూర్, సెప్టెంబర్ 16:

ఢిల్లీకి వెళ్ళే కళింగ ఎక్స్‌ప్రెస్ న్యూకాట్నీ జంక్షన్ యార్డ్‌వద్ద శనివారం రాత్రి విచ్ఛిన్నమైన గూడ్సుకు గుద్దుకొనడంతో ముగ్గురు ప్రయాణీకులు మరణించారు. పలువురు గాయపడ్డారు.

ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజను, రెండు బోగీలు పట్టాలు తప్పాయి. గూడ్సు రైలు గుద్దుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు కొన్ని బోగీలో ఇప్పటికీ ప్రయాణీకులు చిక్కుకుపడి వున్నారని తొలి వార్తలు తెలిపాయి.

న్యూకాట్నీ జంక్షన్ యార్డ్ జబల్‌పూర్‌కు 100 కిలో మీటర్ల దూరంలో వుంది. రాత్రి 9-49 కి పూరిపుంటి వస్తున్న కళింగ ఎక్స్‌ప్రెస్ కొటర్ సిగ్నల్‌వద్ద నిల్చివున్న గూడ్సు రైలును గుద్దుకున్నదని మధ్య రైల్వే ప్రతినిధి చెప్పారు. ఇంజను వత్కచేవున్న ఒక పస్ట్‌క్లాస్, ఒక సెకండ్‌క్లాస్ కంపార్టుమెంటు ఇందులో పట్టాలు తప్పాయని ఆయన తెలిపారు.

మధ్యరైల్వే జనరల్‌మేనేజరు రైల్వే భద్రతా వ్యవహారాల కమిషనర్ ప్రమాద ప్రాంతానికి హుటాహుటిగా వెళ్లారు. జబల్‌పూర్‌నుండి సీనియర్ రైల్వే అధికారులు, డాక్టర్లు హుటాహుటిన బయల్దేరి వెళ్లారు.

గాయపడిన వారందరినీ జబల్‌పూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. గూడ్సు రైలుకు గార్డు పరిస్థితి ప్రమాదంగా వున్నదని తెలిసింది.

ప్రమాదకారణం స్పష్టంది నిర్లక్ష్యమే నని ముఖ్యంగా సిగ్నల్‌మన్‌ది లోపమని రీతినలు రైల్వేమేనేజరు చెప్పారు.



ఈ రాజకీయ జాతావరణం పల్లు మా జాతిలో గొప్ప మార్పు వచ్చింది భారాశంగా జూతులు మాట్లాడుతున్నారు!

కలైడోస్కోప్

రైలుదొంగ అరెస్టు

గుంతకల్లు, సెప్టెంబర్ 16

ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో దొంగతనం చేశాడనే నేరారోపణపై ఒకవ్యక్తిని అరెస్టు చేసి రు. 8 వేలు విలువచేసే నగలు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసువర్గాల ద్వారా తెలిసింది.

దొంగతనానికి చెందిన జోసఫ్ విలియమ్స్ రాజేశన్ అనే వ్యక్తి నుండి రెండు బంగారం గొలుసులను పోలీసులుస్వాధీనం చేసుకుని అతనిని అరెస్టుచేసి రిమాండుకు పంపినట్లు గుంతకల్లు రైల్వే సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇటీవల హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లోను, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ కోసిగి వెళుతుండగా ఈ నగలు అతడు కాజేయడం జరిగిందని సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరామిరెడ్డి తెలిపారు.

గుంతకల్లు రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ స్వామీరావు పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరామిరెడ్డి కేసు విచారణ చేస్తున్నారు.

టెండరు గడువు పొడిగింపు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాదు సెంట్రల్ డివిజన్ నెం. III, సి. పి. డబ్ల్యు.డి, హైదరాబాదు. సుల్తాన్‌బజారు, హైదరాబాదు-500001 వారు ఈ దిగువ తెల్పిన టెండరుకు టెండర్లు తెరువ బడు తేదీని ది. 24-9-84 నాడు మ. 3-30 గం. వరకు పొడిగించారు. వరతులు మరియు టెండరు పారములు ది. 22-9-84 నాడు సా. 4 గం. వరకు పొందవచ్చును.

1) పని పేరు: గచ్చిబావులి, హైదరాబాదు వద్ద జి.పి.ఆర్.ఎ నిర్మించుట. ఎస్ హెచ్: క్వార్టర్ల చుట్టూ గల పైటును పడును వడుస్తు అభివృద్ధి చేయుట. (2) టెండరు ఖరీదు రూ. 25 మరియు అమ్మకపు పన్ను (3) అంచనా విలువ రూ. 62,453 (4) ధరావతు సొమ్ము రూ. 1561 (5) కాంపరిమితి: 3 నెలలు, ఇది వరకు జారీచేసి వున్న ఇతర టెండరు నిబంధనలలో ఎలాంటి మార్పు లేదు.

(సం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
హైదరాబాదు సెంట్రల్ డివిజన్
నెం. III సి.పి.డబ్ల్యు.డి,
హైదరాబాదు-1.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం

భోపాల్, సెప్టెంబరు 16:

విదిషాబిల్లాశ్ నుండి బహోరాబద్ర రిలీ మంచి వస్తున్న గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం ఉదయం ప్రమాదానికిలోనైంది. ముండిబహోరా ఇక్కడికు 100 కిలో మీటర్ల దూరంలో వుంది.

ఈ ప్రమాదంవల్ల రిలీ - భోపాల్ రైల్వేలైనుపై రాకపోకలు రద్దయాయి. ప్రమాదం గురించి ఇతర వివరాలు అందలేదు.

ఈ ఏడాది మంచిపంటే

భాగల్పూర్ (బీహార్), సెప్టెంబరు 16:

ఈ ఏడాది దేశంలో ధాన్యం ఉత్పత్తి బాగా బాగుంటుందని అంతకన్నా పెరుగుతున్నామని కేంద్ర పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ కర్పూర్‌జా అజాద్ ఇక్కడ జరిగిన ఒక సభలో చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం గిడ్డంగుల్లో రెండు కోట్ల 26 లక్షల టన్నుల ధాన్యాలు నిల్వవున్నట్టు కూడా ఆయన తెలిపారు.

ఇండియా గవర్నమెంట్ మింట్, హైద్రాబాద్

టెండరు నెం. X-4 /84/III/2832

96% అల్యూమినియం మరియు 4% మెగ్నీషియంతో అల్యూమినియం మెగ్నీషియం అల్లాయ్ వర్కింగ్ మరియు డిగ్యాసింగ్ (Fluxing and Degassing) నకు సరిపడు ఫ్లక్స్ సరఫరాచేయుటకై సీలువేసిన టెండర్లు తేదీ 8-10-84 నాడు అందుకొనబడి, 9-10-84 నాడు తెరువబడును. కావలసిన పరిమాణము: కవర్ ఫ్లక్స్ 3.6 ఎంటి డిగ్యాసింగ్ 540 కేజీలు మరియు స్కిమ్మింగ్ : 40 కేజీలు. టెండర్లు పోస్టుద్వారాగాని లేదా మింట్ కార్యాలయంలోగల టెండరు బాక్స్ నందు వేయవలెను. టెండర్లు తెరిచిన తేదీ నుండి 3 నెలల కాలం వరకు టెండర్లు చెల్లుబాటులో వుండును. ధరావతు సొమ్ము రూ. 1000/- లను ఏదైనా జాతీయం చేయబడిన బ్యాంకుకైన (హైదరాబాదులో చెల్లింపబడునట్లుగా) జనరల్ మేనేజర్, ఇండియా గవర్నమెంట్ మింట్, హైదరాబాదు వారి పేర్న డిపాజిట్ చేసి టెండరుతో సంపవలెను. విజయం పొందిన టెండరుదారుడు రూ. 2000 మ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద డిపాజిటు చేయాలి ధరావతు సొమ్ము దీనిక్రింద వడ్డబాటు చేయబడును. సరఫరా చేయవలసిన ఏ సమయంలో నయినా నియమనిబంధనలు పాటించని పక్షంలో వర్చేజర్ ఆర్డరు రద్దు చేయబడును, టెండరుతో పాటుగా 5 కేజీల కవర్ ఫ్లక్స్ మరియు డిగ్యాసర్ మరియు గ్రైనర్ రిఫైనర్ ఒక్కొక్కటి ఒక కేజీ నమూనాలు సంపవలెను. ఫ్లక్సెస్ రెండు నెలల కొకసారి ఆ నెలలో 25 కేజీలదు కవెలాలో: 1.2 మె.ట., డిగ్యాసర్-80 కేజీలు మరియు స్కిమ్మింగ్: 180 కేజీలు వంతున సరఫరా చేయవలసి వుంటుంది. ఒకవేళ సరఫరాదారుడు నిర్ణయించిన గడువులోగా పట్టుకున సరఫరా చేయలేకపోయినపక్షంలో యితర మార్గాలద్వారా పట్టుకును కొనుగోలు చేయుటకు జనరల్ మేనేజరు, ఇండియా గవర్నమెంట్ మింట్, హైదరాబాదు వారు అధికారం కలిగియున్నారు. మరియు ఏదైనా అదనంగా జరిగిన చెల్లించినపక్షంలో అతనినెక్యూరిటీడిపాజిటు నుండి వడ్డబాటు చేయబడును. ఏ కారణం తెలియచేయకనే ఏదయినా లేదా అన్ని టెండర్లను తిరస్కరించే అధికారమును రిజర్వు చేసికొనబడింది. మా అనుమతికి లోబడి సామగ్రి అంగీకరించబడుతుంది. సరఫరా అందుకోబడిన 30 రోజులలోగా చెల్లింపు చేయబడును.

davp 531 (87)/84

ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

హైదరాబాద్.

బీదార్ (కర్నాటక రాష్ట్రం) అమ్రూతి వద్ద బహామనీ కోటలకు బార్డర్ వైపు సెల్లింగ్ ఎర్పాటుచేయు ఎస్‌ఆర్ పనికి గాను 2 పై 4 పాయింట్స్ బార్డర్ వైపు పరవరా చేయుటకై అనుమతించబడిన కాంట్రాక్టరు లేదా తయారు చేయు సంస్థలనుండి సీలువేసిన కవర్‌లో మూసంకెడింగ్ ఆర్కియలాజిస్టు, సౌత్ సెంట్రల్ సర్కిల్, హైదరాబాదు-500044 వారికి తేదీ 10-10-84 నాడు మ. 3 గం. వరకు అందుకోబడి, అదేరోజు మ 3-15 గంటలకు తెరువబడును. టెండరులు & టెండరు పారములకు ఒకొక్కవానికి రూ. 0 వంతున చెల్లించి (తిరిగి యివ్వబడదు) పై వారి కార్యాలయమందు లేదా సీనియర్ కన్సర్వేషన్ అసిస్టెంట్, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బీదార్ పోర్టు, బీదార్ వారి కార్యాలయం నందు తేదీ 10-10-84 మ. 3 గం. వరకు పొందవచ్చును.

davp 511(92)/84

పంచాయతి సమితి కార్యాలయం, బోథ్

టెండరు ప్రకటన

P3/241/84.

పంచాయతి సమితి బోథ్ వారికి స్టీల్ పోర్టింగు కుర్చీలు మరియు యస్. పైపు చేతులు కలిగి సరఫరా చేయుటకు గాను సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి, అట్టి వివరములు ఈ క్రింద చూపబడినవి.

(1) టెండరు షెడ్యూళ్ళు పంచాయతి సమితి బోథ్ వారి కార్యాలయములో రూ. 5 నగదు రూపములో లేదా జాతీయం చేయబడిన బ్యాంకు డి.డి.ద్వారా చెల్లించి 25-9-84 సాయంత్రము 2 గంటల వరకు పొందవచ్చును. (2) టెండరు వారు టెండరుతోపాటు రూ. 150 ధరావతు చెల్లించవలెను. (3) సీలు చేయబడిన టెండరు ఈ దిగువ పంతకము వారు కార్యాలయములో 25-9-84 సాయంత్రము 4గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రము 5 గంటలకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో సీలు చేయబడిన టెండర్లు తెరువబడును. (4) పై పుదహరించిన సామగ్రిని పంచాయతి సమితి బోథ్ వారి కార్యాలయములో చెలివరి చేయవలయును.

ఈ దిగువ పంతకముదారు ఎటువంటి కారణములు తెలియ చేయకనే కేవలం ఏదైన టెండరు అంగీకరించుటకు లేదా టెండర్లను నిరాకరించుటకు టెండర్లు స్వీకరించు హక్కు కలిగియున్నారు.

(సం) మండల వికాసాధికారి
పంచాయతి సమితి,
బోథ్-504304
జిల్లా అదిలాబాద్ (ఆం.ప్ర)

నడిరోడ్డుపై దారిదోపిడి: ఇద్దరు ఆస్పత్రిపాలు

వరంగల్, సెప్టెంబర్ 16:

సెకెండ్ షో సినిమా చూసివస్తున్న దంపతులపై కొందరు గుర్తు తెలియని దుండగులు దాడిచేసి, 10 వేలు విలువగల నగలను దోచుకొని వెళ్ళిపోయారు.

స్థానిక ఇంజనీరింగ్ కాలేజికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవరావు మొన్న రాత్రి రెండవ ఆట సినిమా చూచి స్కూటర్‌పై తన భార్యతో వస్తుండగా నూనెదారిబడ్డనున్న ఫారెస్టు ఆఫీసు సమీపంలో కొంతమంది ఒకసారి, కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపరచి నగలను దోచుకు పోయారు.

అంతకుముందు సైకిల్‌పై వస్తున్న రామ్‌బాబు అనే వ్యక్తి నిలువాడా దొంగలు గాయపరచి ఆయన్ను బ్రతికుతో కట్టి పొదల చాటుకు పారిపోయారు.

సమాచారం అందిన వెంటనే పోలీసులు రంగప్రవేశం చేశారు. దొంగలకై పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

దోపిడీకి మూలకారణము వరంగల్ పోలీసులలో పోటు చేసుకున్న అసమర్థతే అని పలువురు విమర్శిస్తున్నారు. (వి)

ప్రధాని, నాదెండ్ల హత్యకు బెదిరింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 16:

తనను, ప్రధానమంత్రిని హత్యచేస్తానని, రైల్వేలో పనిచేసే కిరణ్ అనే వ్యక్తి లేఖ వ్రాశాడని, ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు శుక్రవారం ఉదయం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అవ్యక్తి తె. దే (ఎస్. టి, ఆర్.) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర మిత్రుడియైన ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ ఎ. వి. కె. చైతన్య అనుచరుడని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎన్. టి. రామారావు తన మద్దతు దారులైన శాసన సభ్యులకు పదవులు లేదని రాష్ట్రానికి ఫిర్యాదు చేయడాని, తనకు వత్తిడి పెరిగేలా గవర్నరు, కాబినెట్ రాష్ట్ర పతికి తెలియ చేయవేదని శ్రీ భాస్కరరావు అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు 294 మంది శాసన సభ్యులలో ఒకరిని తమ ముఖ్యమంత్రినని శ్రీ భాస్కరరావు అన్నారు. తనకు వత్తిడి పెరిగింపు చేస్తూ ప్రధాన కార్యదర్శి పోలీస్ డైరెక్టర్ జనరల్ తర్యాదు పైకొనగలరని శ్రీ భాస్కరరావు చెప్పారు.

సికింద్రాబాదులో విశ్వకర్మ మహాయజ్ఞం

హైదరాబాదు, సెప్టెంబరు 16:

ఈ నెల 17న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరగవలసిన విశ్వకర్మ మహాయజ్ఞం కరిష్యూకారణంగా సికింద్రాబాదు సోమసుందరం స్ట్రీట్‌లోని విశ్వకర్మ భవనంలో అదే రోజున జరుగుతుందని అధ్యక్షులు శ్రీ డి. యాదగిరి, గౌరవ అధ్యక్షులు శ్రీ పి. జయసేన ప్రకటించారు.

నిజామాబాద్ జిల్లాలో 2 బస్సులు దగ్ధం

నిజామాబాద్, సెప్టెంబరు 16:

ఈజిల్లాలో గత రాత్రి రాయకూర్, శ్రీ నగర్ గ్రామాలలో గుర్తు తెలియని కొందరు రెండు ఆర్.టి.సి. బస్సులను తగులబెట్టారు. వివిధ చోట్ల మరో ఐదు బస్సులపై రాళ్ళు రువ్వారని పోలీసు అధికారులు తెలియ జేశారు.

TELECOMMUNICATIONS ANDHRA PRADESH

జూనియర్ ఇంజనీర్ల నియామకం - 1984

సవరణ

ఈ వార్తా పత్రికలో తేదీ 18-8-1984 నాడు ప్రకటింపబడిన ప్రకటనకు సంబంధించి దరఖాస్తు ఫారములు అమ్మబడు/ అందుకోబడు ఆఖరు తేదీ 1-10-84 నాటి వరకు పొడిగింపబడినది.

జనరల్ మేనేజర్, టెలికామ్,
హైదరాబాద్.

ఆంధ్రపత్రిక

దేశంలో తయారయ్యే న్యూస్‌ప్రింటు ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం విధానం ప్రకారం ఈ న్యూస్‌ప్రింటు వాడకము 35 శాతం నుండి 65 శాతం దాకా పెరుగుతోంది. దీని వెల టన్నుకి అదనముగా సుమారు రు. 2,300/- లు అవుతోంది. ఇటీవల వార్తాపత్రికల ధరలు పెరిగాయి. కాని అవి చాలటం లేదు. అందుచేత తేది 17-9-1984 నుంచి ధరలను తిరిగి పెంచవలసివస్తోంది.

మామూలు రోజులలో విడిప్రతి .... 0.70 పైసలు
ఆదివారం సంచిక .... 0.80 పైసలు

కొత్త చందా వివరాలు

		నెలకు	మూడు నెలలకు	ఆరు నెలలకు	సంవత్సరానికి
న్యూస్ ఏజంటుద్వారా	రు.	21-40	64-20	128-40	256-80
పోస్టు ద్వారా	... రు.	23-30	69-90	139-80	279-60

తోగడ చెల్లించిన చందాలు కొత్త రేట్ల కనుగుణంగా సవరించబడును.

మేనేజిమెంటు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

చీఫ్ సివిల్ ఇంజనీరు వారి కార్యాలయము (డబ్ల్యు),
ముషీరాబాద్, హైదరాబాద్.

టెండరు నోటీసు నెం. 5 తేది 5-9-1984

ఈ క్రింది పనులకు విడివిడిగా లంప్‌సం పద్ధతిపై సీలుచేసిన టెండర్లను ఎపిఎస్ ఆర్ టిసికి చెందిన రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లనుండి కోరడమైనది. సి డబ్ల్యుకి (ఆర్&బి), రైల్వేశాఖ, మున్సిపాలిటీల పనులలో చెందిన కాంట్రాక్టర్లనుండి కార్పొరేషన్‌కు పనులు చేసుటానే పరతుకు లోబడి చీఫ్ సివిల్ ఇంజనీర్ (డబ్ల్యు), ఎపిఎస్ ఆర్ టిసి, హైదరాబాద్ వారి కార్యాలయం నందు తేది 26-10-1984 తే. 12-00 గం. వరకు అందుకొనబడును. టెండర్లు అదే రోజున మ. 1-00 గంటకు తెరవబడును. టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు టెండరు తెరవు సమయంలో హాజరగుటకు అనుమతింపబడెదరు.

క్రమ సంఖ్య	పని పేరు	మొత్తం సొమ్ము	తరావతు సొమ్ము టెండర్ తోడుతు డిపి 1½% వంతున	తరావతు సొమ్ము ఒప్పందం సమయంలో డిపి 1% వంతున	పని పూర్తికి కాలము	అమ్ము మెంట్ల బరిదు అమ్ము కంపన్ను	డిపాజిటు చ్రావు తుల్కెంది వారిపేర్న చెల్లించాలి	టెండరు పెట్టుటకు అర్హత గల కాంట్రాక్టర్ తరగతి
1	2	3	4	5	6	7	8	9
1)	రాజా పెద్దపల్లి, నిజాంబాద్ వద్ద బస్ స్టేషన్ యొక్క మెయిన్ అంతస్తునందు నిర్మించిన అదనపు గదుల పనులను నిర్మించుట. IIక్లాస్ (సివిల్ పనులు).	రూ. 3,50,000	రూ. 5250	రూ. 3500	4 నెలలు	రూ. 175-00 +7.50	ఎగ్జి. ఇంజనీర్, ఎ.పి. ఎస్ ఆర్ టిసి, హైదరాబాద్.	III & అపైన సివిల్ కాంట్రాక్టర్లు.
2)	రాజా పెద్దపల్లి, నిజాంబాద్ వద్ద బస్ స్టేషన్‌కు సీట్ పరదాలు, కానోపీ & క్రెయిన్‌షేడ్ నిర్మాణ పనులు (క్లాస్ I & II).	2,00,000	3000	2000	2 నెలలు	100-00 +4.25	-డిటో-	తరగతి I సివిల్ పనులకు & కానోపీ కాంట్రాక్టర్లు
3)	నిజాంబాద్‌లో గల డిపో బస్ స్టేషన్ విద్యుదీకరణ మరియు యార్డు కైలంగా నిర్మాణ పనులు.	2,50,000	3750	2500	4 నెలలు	250-00 +10.55	-డిటో-	తరగతి I ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు
4)	ఎస్ ఎస్ పి, మహబూబ్ నగర్ వద్ద బస్ డిపో నిర్మాణము (సివిల్ పనులు).	11,60,000	16500	11000	10 నెలలు	550-00 +23.50	-డిటో-	తరగతి II & అపైన సివిల్ కాంట్రాక్టర్లు
5)	నల్గొండ జిల్లా, హుజూర్‌నగర్ వద్ద బస్ డిపో నిర్మాణం (సివిల్ పనులు).	-డిటో-	-డిటో-	-డిటో-	డిటో	-డిటో-	-డిటో-	-డిటో-
6)	నల్గొండ జిల్లా, మిర్యాలగూడ డిపోలో వద్ద పాత వద్ద సివిల్ ఇంజనీరింగు షెడ్‌ను నిర్మించుట.	90,000	1850	900	2 నెలలు	50-00 +2.20	-డిటో-	III & అపైన సివిల్ కాంట్రాక్టర్లు
7)	హుజూర్‌నగర్‌లో వద్ద కంప్లయింట్ బుక్ డిపో టికెట్ బోర్డు ఏర్పాటుగల బ్రిక్ మాసనరీ బ్రహ్మాండ్ గోడ నిర్మించుట.	4,50,000	6750	4500	2 నెలలు	250-00 +10.65	-డిటో-	-డిటో-
8)	మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేటలో వద్ద బస్ డిపోను నిర్మించుట (సివిల్ పనులు).	7,50,000	11250	7500	10 నెలలు	375-00 +16.00	ఎగ్జి. ఇంజనీర్, ఎ.పి. ఎస్ ఆర్ టిసి, కాచిగూడ, హైదరాబాద్	II & అపైన తరగతి సివిల్ కంట్రాక్టర్లు
9)	మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ బస్ స్టేషన్ వద్ద వాటర్ స్టాల్ పరదాలు మరియు కవర్ షెడ్ లాంటివి నిర్మాణం	38,000	570	380	1 నెల	25-00 +1.10	-డిటో-	III & అపైన సివిల్ కాంట్రాక్టర్లు
10)	మెదక్ జిల్లా, సదాశివపేట వద్ద బస్ యార్డునకు కాంక్రీటీకరణ. (black topping)	90,000	1350	900	1 నెల	50-20 +2-20	-డిటో-	-డిటో-
11)	ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ వద్ద బస్ స్టేషన్ యార్డుకు బి టి వర్షేస్ ఏర్పాటు చేయుట	2,06,000	3090	2060	2 నెలలు	125-00 +5-40	ఎగ్జి. ఇంజనీర్, ఎ.పి. ఎస్ ఆర్ టిసి, కరీంనగర్.	-డిటో-
12)	అనంతపూర్ జిల్లా, గుత్తి వద్ద బస్ డిపోను నిర్మించుట (సివిల్ పనులు)	9,00,000	13500	9000	10 నెలలు	450-00 +19.20	ఎగ్జి. ఇంజనీర్, ఎ.పి. ఎస్ ఆర్ టిసి, కడప.	II & అపైన తరగతి సివిల్ కంట్రాక్టర్లు
13)	అనంతపూర్ జిల్లా, కళ్యాణదుర్గం వద్ద బస్ స్టేషన్ తువ సమును నిర్మించుట (క్రింది అంతస్తు- సివిల్ పనులు).	5,10,000	6750	4500	6 నెలలు	300-00 +12.75	-డిటో-	-డిటో-
14)	ఆర్ విద్యా ఎస్, కడప వద్ద సిబ్బంది క్వార్టర్లకు కొన్ని అయిటములు సివిల్ నిర్వహించుట- ఎపిఐఐసి నుండి కొనుగోలు చేయబడినది (సివిల్ & విటిసరవరా పనులు).	2,52,000	3790	2530	2 నెలలు	175-00 +7-50	-డిటో-	III & అపైన సివిల్ కాంట్రాక్టర్లు

గమనిక:—

1) టెండరు డాక్యుమెంట్లు సరఫరాకై పంపు పరిజ్ఞాన్తులతోపాటు టెండరు డాక్యుమెంట్లు బరీదుక్రింద (అమ్మకంపన్నుతో చేర్చి) కాలం గడ నందు చూపిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ.పి.ఎస్ ఆర్ టిసి వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు యొక్క ఎదేని బ్రాంచి నుండి డిమాండు డ్రాఫ్టును పొంది జతపర్చి, తేది 10-10-84 లోగా ఈ కింది సంతకందారునికి చేరునట్లు పంపవలయును.

2) టెండరు డాక్యుమెంట్లు బరీదు అమ్మకం పన్నుతో సహా ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు.

3) ఎ.పి.డి.ఎస్.ఎస్ నందు గల "As per directions to parties Tendering" ప్రకారము ప్రతి పనికి విడిగా దరఖాస్తు ఫారములు దాఖలుపర్చవలెను మరియు ప్రతి దరఖాస్తు ఫారముతోపాటు రిజిస్ట్రేషన్, అనుభవం వివరాలు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ వంటివాటికి నిదర్శనములను జతపర్చవలెను.

4) ఏ కారణం తెలియజేయకనే ఏదైనా లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు/వాయిదా వేయుటకు/మరియు నిలుపజేయుటకు/పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు చీఫ్ సివిల్ ఇంజనీర్ (డబ్ల్యు) ఎపి ఎస్ ఆర్ టిసి/ హైదరాబాదు వారికి అధికారం గలదు.

5) ఆయా పనులకు సంబంధించిన స్పెక్షలు చీఫ్ సివిల్ ఇంజనీర్ (డబ్ల్యు) వారి కార్యాలయంనందు తేదీ 22-10-84 నుండి తనికీకి నిమిత్తము లభించును.

6) అన్ని అయిటములకు దరఖాస్తులు అందుకొనుట ఆఖరు తేది 10-10-1984.

7) టెండరు పెడ్యూళ్లు తేదీ 22-10-84 నుండి 26-10-84 వరకు - 26-10-84 నాడు మ. 12 గం. వరకు జారీ చేయబడును

8) టెండరు పెడ్యూళ్ళు యీ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి పొందవచ్చును.

9) నిరుద్యోగి ఇంజనీర్లు/రిజిస్టర్డ్ చేయబడిన ఇంజనీర్లు వద్దేరి లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీలు లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివు సొసైటీలు మరియు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ నందు చిన్న తరహా పరిశ్రమలుగా రిజిస్టరీ కాబడిన సంస్థలు దరావతు సొమ్ము చెల్లింపునుండి మినహాయింపబడలేదు.

10) దరావతు సొమ్ము క్రింది సూచి అర్హతల/చెక్కులు/బ్యాంకు లేదా యితరి ఎవిధమైన గ్యారంటీలు అంగీకరింపబడవు. దరావతు సొమ్మును పై 8వ కాలంలో చూపిన విధముగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి పేర్న ఎదేని షెడ్యూల్డ్ బ్యాంకునుండి అనుకొన్న ప్రకారం చేసిన బ్యాంకు డ్రాఫ్టును పొంది టెండరుతో జతపర్చవలెను.

11) దరావతు సొమ్ము లేని టెండర్లు అవ్యవధానంగా తిరస్కరింపబడును.

(సం) సి. ఎస్. శివరామయ్య
చీఫ్ సివిల్ ఇంజనీరు (డబ్ల్యు).

విజయవాడ రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్‌లపై బంద్ ప్రభావం

ఎందరో ముఖ్యమంత్రులు మారినా తీరని గ్రంథాలయ సిబ్బంది కష్టాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 16:

రాష్ట్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలలో పని చేసే ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిశీలించి, వాటిని ప్రభుత్వానికి నివేదించేందుకు ఏకకమిటీని నియమించాలని గ్రంథాలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. విశ్వనాథం ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈ మేరకు ముఖ్యమంత్రికి ఒక జ్ఞాపికను కూడా సమర్పించారు.

రాష్ట్రంలోని గ్రంథాలయ సిబ్బంది సమస్యలు గురించి ఎన్నోసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ ఆ సమస్యలకు పరిష్కారం కాలేదని, రాష్ట్రంలో ఐదేళ్ళలో ఐదుగురు ముఖ్యమంత్రులు మారినప్పటికీ తమ సమస్యలు అలాగే వున్నాయని శ్రీ విశ్వనాథం తెలిపారు. వెంటనే ఈ కోర్కెలను పరిష్కరించాలని కోరారు.

గ్రంథాలయ సిబ్బంది ప్రభుత్వ సిబ్బందిగా గుర్తించాలనేది వీరి ప్రధాన మైన కోరిక.

రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘాన్ని గుర్తించాలని, కొత్త గ్రంథాలయాలు నెలకొల్పడంపై గల ఆంక్షలను ఎత్తివేయాలని, చేతన పునర్వ్యవస్థీకరణ కమిటీని నియమించాలని, కంటెంజెంట్ సిబ్బందికి ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని గ్రంథాలయ సిబ్బంది కోరుతున్నారు.

తిరుమలలో బ్రహ్మోత్సవాలు

తిరుపతి, సెప్టెంబర్ 16:

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 26 నుండి 9రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగనున్నవి.

హర్యాన మంత్రివర్గం విస్తరణ

చండీగఢ్, సెప్టెంబర్ 16:

హర్యానాలో 15 మంది సభ్యులు గల కొత్త మంత్రివర్గం నేడు ఉదయం విస్తరించబడింది.

ఇద్దరు కేబినెట్ మంత్రులను, ఆరుగురు సహాయ మంత్రులను ఒక చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీని కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. వీరిచేత గవర్నరు శ్రీ జస్టీస్ వదివీ ప్రమాణ స్వీకారం చేయించారు.

పోలీసు కాల్పుల్లో ఇద్దరి మృతి

కృష్ణా, సెప్టెంబరు 16:

విశాఖపట్నం జిల్లా పెంబర్తిలో ఐదు రోజుల క్రితం జరిగిన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల గొడవపై పోలీసులు కాల్పులు జరిపారు. పరిణామంగా ఇద్దరు కార్మికులు మరణించారు, మరో ఎనిమిదిగురు గాయపడ్డారు.

సమరియాస్ ఫైనాన్సెస్
శుభ ఓనమ్ పెట్టుబడి మాసం
ఈ అవకాశం మీరు ఉపయోగించుకున్నారా?
లేదంటే - వెంటనే సంప్రదించండి.
కొద్ది రోజులు మాత్రమే. 29 సెప్టెంబరు వరకు
ఆకర్షణీయమైన 2% వడ్డీ ప్రత్యేక బహుమతులు
ప్రత్యేకత వెంచర్ సంబంధించి మీకు అనుకూలంగా కొనే అవకాశం
బ్రాంచీలు: చిరునామా: ఫోన్:
సుల్తాన్ బజార్ 168, జనరల్ స్ట్రీట్, బ్రాడీపేట్, హైదరాబాద్-2 841671
బెంగుళూరు 12/4, కబ్బన్ రోడ్, బెంగుళూరు-42 579542
బ్రహ్మేంద్రపురం-4 తిరువల్లి-1, కోయంబత్తూరు-1
కొచ్చిన్-31 రాజా-అరిస్టో-1, కాలికట్-2
బెంగళూరు సత్యనారాయణ పురం
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు
సమరియాస్ హౌస్ 75529
29, లజ్ అవెన్యూ, మద్రాసు-600 004. 75624

ఓపెన్ యూనివర్శిటీ పబ్లిక్ అకౌంటింగ్ పి. జి. కోర్సు

హైదరాబాద్, సెప్టెంబరు 16:

పబ్లిక్ అకౌంటింగ్ పి. జి. కోర్సులో ప్రవేశానికి కావలసిన దరఖాస్తులు, ఇతర వివరాల పుస్తకాలను ఈ నెల 24 వరకు సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర ఓపెన్ యూనివర్శిటీ తెలియజేసింది.

దరఖాస్తులు-ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆఫీసు (అడ్మిషన్లు) ఎ. పి. ఓపెన్ యూనివర్శిటీ 8-3-252/10/1, శ్రీనగర్ కాలనీరోడ్, పంజాగుట్ట, హైదరాబాద్-16 అనే అడ్రసుకి వ్రాసి తెప్పించుకోవచ్చు.

పోలీసు కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 16:

జాతీయ పోలీసు కమీషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రికి పోలీసు సంక్షేమసంఘం విజ్ఞప్తి చేసింది. అధ్యక్షులు శ్రీ విద్యాసాగర్, కార్యదర్శి శ్రీ దారా శంకరరావు, శ్రీ పి. పాయిదాబా ఒక ప్రకటనలో శ్రీ రామచంద్రారెడ్డి కమీషన్ నివేదికను అమోదించాలని కోరారు. దాదాపు ఇరవై రాష్ట్రాలు వీటిని అమలు చేశాయని, సత్ఫలితాలు కనిపించాయని, పోలీసుల సామర్థ్యం పెంపొందిందని, పోలీసు బలగం ఎంతో ఉత్సాహంగా వున్నదని తెలిపారు. త్వరలో గవర్నర్ ఎదుట రామచంద్రారెడ్డి నివేదికను సమర్పించాలని మాదిందారు.

పడవ ప్రమాదం: 12 మంది మృతి

జేక్‌పూర్, సెప్టెంబరు 16:

ఈ సమీపంలో బ్రహ్మపుత్ర నదిలో ఒక పడవ తల్లక్రిందులై కనీసం 12 మంది మునిగిపోయినట్లు తెలుస్తున్నది. పడవలో 70 మంది ప్రయాణం చేస్తున్నారు. ముగ్గురు పిల్లలు కనబడు దొరికారు.

వరంగల్ జిల్లాలో చిన్న, సన్నకారు రైతులకు కోటి రూపాయలకు పైగా సహాయం

వరంగల్, సెప్టెంబరు 16:

చిన్న సన్నకారు రైతులకు, వృత్తి పని వారికి ఈ సంవత్సరం రు. 1 కోటి 12 లక్షల మేరకు ఆర్థిక సహాయం అందజేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్ణయించింది.

ఆగస్టు నెలాఖరువరకు ఈ సంస్థ మొత్తం రు. 7.88 లక్షల రూపాయలు సబ్సిడీగా అప్పు చేసింది. దీనివల్ల రు. 16.60 లక్షల మేరకు రుణాలు లభించాయి. ఈ సహాయం మొత్తం 812 మందికి అందగా, అందులో 282 మంది హరిజనులు, 66 మంది గిరిజనులు వున్నారు.

ముక్కి పెట్టుబడి, పాడి పశువులను గొర్రెలను కొనుక్కొనడానికి, వ్యవసాయాలు అభివృద్ధి చేసుకోడానికి ఈ సహాయాన్ని అందజేయడం జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు. (ని)

ఎన్నికల బహిష్కరణకు బేనజీర్ సూచన

ఇస్లామాబాదు, సెప్టెంబరు 16:

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం వార్షిక రహిత పద్ధతిలో ఎన్నికలు జరిపిన పక్షంలో పాకిస్తాన్ బహిష్కరించడానికి సిద్ధం కావలసిందిగా పీపుల్స్‌పార్టీ అధ్యక్షురాలు బేనజీర్ భుట్టో పిలుపునిచ్చారు.

బి. బి. సి. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఉద్యమాన్ని ఎన్నికల సంక్షోభంగా మార్చడానికి ఇది సమయం కాదని కూడా ఆమె అన్నారు.

పాకిస్తాన్‌లో వెంటనే ఎన్నికలు జరిగే అవకాశం లేదని కూడా బేనజీర్ అభిప్రాయపడ్డారు.

ఒరిస్సాలో ఉపాధ్యాయుల తీవ్ర ఆందోళన

భువనేశ్వర్, సెప్టెంబరు 16:

ప్రభుత్వేతర విద్యాసంస్థల్లో పనిచేసే వెయ్యిమందికిపైగా ఉపాధ్యాయులు రాష్ట్ర అసెంబ్లీ ముందు నిరాహారదీక్షలు ఉల్లంఘించి అరెస్టయ్యారు. వీరిలో మహిళలు కూడా వున్నారు.

అఖిల ఒరిస్సా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రారంభించిన సహాయ నిరాకరణ కార్యక్రమం తొలిరోజున ఈ అరెస్టులు జరిగాయి. ఈసమాఖ్య అఖిల పాఠశాలలకు చెందిన విద్యాసంస్థల్లో పనిచేసే ఇతర ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఆదివారాలు మంచి ఒరిస్సాలో ఉపాధ్యాయుల సమ్మె జరుగుతున్నది.

ప్రభుత్వేతర విద్యాసంస్థలలో ఉద్యోగ భద్రత ప్రభుత్వం నుండి నేరుగా జీతాలు చెల్లింపు వీరికోర్కెలు ప్రధానమైనవి.

సిద్ధిపేట విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

సిద్ధిపేట, సెప్టెంబరు 16:

చిన్న కాసనపల్లిలో శ్రీ వెంకయ్య నాయుడు పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు విరసనగా ఇక్కడి కళాశాలలు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు. వారు పురవీధులు గుండా ఊరేగింపు జరిపారు. "గ్రంథి మాధవి, వేణయ్య, భాస్కరరావు దూన్‌దూన్", "వెంకయ్య నాయుడు జిందాబాద్" అంటూ వారు నినాదాలు చేశారు. (సం)

పశ్చాంతి నిలయంలో రైల్వేరిజర్వేషన్

ధర్మవరం సెప్టెంబరు 16

ప్రశాంతి నిలయం నందు ఇక్కడికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం రైల్వే రిజర్వేషన్ బుకింగ్ కౌంటరును కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పుట్టపర్తికి దేశ విదేశాల నుండి వచ్చే ప్రయాణికులకు యాత్రికుల సంక్షేమం దృష్ట్యా, ధర్మవరం రైల్వేస్టేషను నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారికి అనుకూలంగా వుంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా ధర్మవరం రైల్వేస్టేషన్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. గోపాల్ రాయ్ తెలిపారు.

తపాలా సిబ్బంది పెన్‌డౌన్ సమ్మె

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:

తంతి, తపాలా సిబ్బంది ఎక్కువ జీతాలను కోరుతూ నిన్న రెండు గంటల సేపు పెన్‌డౌన్ సమ్మె జరపడంతో దేశం లోని పలు ప్రాంతాలలో కొన్ని కమ్యూనికేషన్లకు పాక్షికంగా అంతరాయం ఏర్పడింది.

జపాన్‌లో భూకంపం

టోక్యో సెప్టెంబర్ 16:

జపాన్‌లో విస్తృత ప్రాంతాలలో నేటి ఉదయం భూకంపం సంభవించింది.

టోక్యోదీవిలో నగానో అనే చోట ఈ భూకంపం సంభవించింది.

ఆంధ్ర సంఘటనలకు కేరళ ముస్లింలీగ్ తీవ్ర వ్యథ

కోజికోడ్, సెప్టెంబరు 16: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సంఘటనలపై అఖిలభారత ముస్లిం లీగ్ (ఏ.ఐ.ఎం.ఎల్) కేరళ రాష్ట్ర కార్యవర్గం నిన్న జరిగిన సమావేశంలో తీవ్ర వ్యథను వ్యక్తం చేసింది.

కేరళలో ప్రజాస్వామ్యం పై విశ్వాసం గల ప్రజలందరూ "ప్రజాస్వామ్యపు పన్నుపట్లు, తీవ్రవాదాలు మరియు వాన్ని కూలి కలిగ సంఘటనలన్నవారు ఒక తీర్మానంలో పేర్కొంది.

స్వతంత్ర భారతదేశపు చరిత్రలో ప్రజాస్వామ్యం పై బలంగా దాడులు ఎన్నడూ జరుగలేదని ఆ తీర్మానం పేర్కొంది.

కేంద్రం కలుగ జేసుకున్నంతు పరిస్థితి ఏర్పడింది, రేపులో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నిమిత్తం అఖిలభారత ఆంధ్ర ప్రదేశ్‌లో స్థితిని వెంటనే మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆంధ్ర ప్రదేశ్ గవర్నరును ఆ తీర్మానంలో కోరింది.

మండల తీర్మానంలో హైదరాబాద్‌లో [illegible]

అక్కడ జరిగిన సంఘటనల పట్ల ప్రజలలో, ఆందోళన కల్గిస్తున్నదని పేర్కొంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

పట్టణంలో జరుగుతున్న పరిస్థితి వెంటనే చక్కదిద్దే చేయడానికి కట్టు తప్పిన పక్షాన ఎక్కడ జ్యోతిషం కేంద్ర ప్రభుత్వం చేయవలసి అవసరం అన్నదిగా ఉంది.

శ్రీమతి. బజారీ అధ్యక్షత వహించారు. ప్రభావ కార్యదర్శి శ్రీ కరీముద్ అబ్బాస్ పత్రికా ప్రకటనలో, రేపంలోని రాజకీయం పరిస్థితి పై వివరిస్తూ మాట్లాడారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము
విశాఖపట్నం.
మా బ్యాంకు నూతన శాఖను
సోమవారం 17-9-84 తేదీన
శ్రీరామనగర్, కాకినాడ
(తూర్పు గోదావరి జిల్లా) లో
ప్రారంభించుచున్నామని
తెలియజేయుటకు సంతోషించుచున్నాము
నూతన శాఖ పనిచేయు వేళలు:
వారం రోజులలో: (సోమవారం నుండి శుక్రవారం వరకు)
ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
శనివారం: ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గం. వరకు.
మరియు ఖాతాదారుల సౌకర్యార్థం (సోమవారం నుండి శుక్రవారం వరకు)
ఉదయం 8 గం నుండి 11 గం. వరకు
సాయం 4 గం. నుండి 7 గం. వరకు.
శనివారం: ఉదయం 8 గం. నుండి 11 గం. వరకు.
ప్రత్యేక బ్యాంకింగు సౌకర్యము కూడా కల్పించబడినది.
పై బ్యాంకింగు సదుపాయములను ప్రజలందరూ వినియోగించుకొనగోరుచున్నాము.
కె. త్రినాథరావు, బ్రాంచి మేనేజరు, శ్రీరామనగర్ శాఖ.
జి. శేషగిరిరావు, రీజినల్ మేనేజరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం.

గ్రామ్యటాక్స్ 10జి
(పారెట్ 10జి)
ఈ శక్తివంతమైన కీటకనాశని నైట్‌గ్రబ్స్‌ను సమూలంగా నాశనం చేస్తుంది
ఇప్పుడు 5 కి.గ్రా. పోలీజార్ ప్యాకింగ్‌లో
ఏ పెత్తనాలేని పప్పురోము, పొలుసుపురుగు, పిట్టిపురుగు, పేనుబంక పిరుగులపై అత్యంత ప్రభావము గలియున్నది (పేరుతగ, జొన్న మరియు పొగాకు పైరులలో కూడ ఉపయోగించవచ్చును)
ఎలియమ్‌కో మిథైల్ పెరాథియాన్ 50 జి.పి. లో 3% డస్ట్; క్వినాల్‌ఫాస్ 25% జి.పి. డి.డి.వి.పి. 16% జి.పి. సింథటిక్ పైరిథాయిడ్ 50% మరియు 50 రకాల శక్తివంతమైన కీటకనాశనులను కూడా తయారుచేస్తుంది.
పరి పైరు నందలి కాండము తొలుచుపురుగు మరియు పురుగు రోగపోటు, వేరుపురుగులకు పైన అత్యంత శక్తివంతమైనది. రోగపోటుపై ప్రభావిగెంట్ పర్యగలదు.
భారత రైతుకు తిరుమలో వారి పేర
AIMCO PESTICIDES
ఆల్ ఇండియా మెడికల్ కార్పొరేషన్,
'అలాండ్ స్కైత్' 35 రోడ్డు, కాంతాక్రజ్ (వె)
బొంబాయి 400 055.
టెలి: 6134891. గ్రామ్: 'ZINCTOX'

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్ష నామ సం. భాద్రపద బ. సప్తమి: సోమవారం

1984వ సం. సెప్టెంబర్ 17: సోమవారం, బ. సప్తమి: రా. 2.49, రోహిణి రా. 10.43, వర్జ్యం: ప. 2.10 మొదలు 3.53వరకు, తె. 4.32 మొదలు

1984వ సం. సెప్టెంబర్ 18: మంగళవారం, బ. అష్టమి: రా. 3.00, మృగ: రా. 1..39, శేషవర్జ్యం: 6.13 వరకు.

ఒదులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
పొదులకు నవి పేయకునికి పరాయితము నరకు ధర్మపథముల కెల్లన్

[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం. భాద్రపద బ. సప్తమి: సోమవారం



ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా కార్యక్రమం–2

మధ్యదరాయ రాష్ట్రంలోని వెంగళ్పట్టు జిల్లాలోని సెంట్రల్ మెయింట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులో 1969వ సం. నుంచీ మినీ హెల్త్ సెంటర్లు అదనారు లోని వాలంటరీ హెల్త్ సర్వీసులకి చెందినవి. సెంజీగిరి ఆధ్వర్యంలోనే, నా అధ్యక్షతలోను నిర్వహింపబడుతూ వస్తున్నాయి. ఈ మినీ హెల్త్ సెంటర్లు ప్రతి అయిదు వేల జనాభాకి ఒకటి వంతున సెంట్రల్ ఇండ్రాయి.

ఈ మినీ హెల్త్ సెంటర్లకీ గవర్నమెంటువారి సబ్ సెంటర్లకీ వ్యత్యాసమేమంటే మీకు సందేహం రావచ్చును. గవర్నమెంటువారి సబ్ సెంటర్లలో ఒక నర్సు, ఒక ఆడ మల్టీపర్పస్ వర్కర్ మాత్రమే ఉంటారు. వారికింద విలేజ్ హెల్త్ గైడ్‌లు కొన్ని రాష్ట్రాలలో నియమింపబడటం జరిగింది. తమిళనాడు రాష్ట్రంలో ఈ కమ్యూనిటీ హెల్త్ గైడ్‌ల స్కీము అంగీకరింపబడలేదు. సబ్ సెంటర్లకి డాక్టరు తరచు రావటం జరుగని పని.

మినీహెల్త్ సెంటర్లలో, వారానికి మనం మూడు రోజులపాటు ఒక పార్ట్‌టైం వైద్యుడు వచ్చి రోగులకి చికిత్స చేయటం జరుగుతుంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని వైద్యేతర సహాయకులకి గురించి తర్ఫీదు ఇవ్వటానికీ, వారి లోటుపాట్లు, కమగొని పరిదిద్దటానికీ అతనికి వీలవుతుంది. అన్నిట్యు మీకు అందినాని మీమీరు అంతకు క్రితమేర్పరుచుకుని పంపించిన రిపోర్టులు అన్నిటులకీ సంపింపబడుతూ జరుగుతుంది. తమిళనాడు ప్రభుత్వం వారు జారీ చేసిన ఆజ్ఞ ప్రకారం ప్రతి రెండు రోజుల అప్పుడు ఈ రోగులను క్రమంగా గమనించి వారికి అందజేయబడిన చికిత్సను గురించిన వివరాలను రికార్డులలో జమాయిస్తూ వస్తుంది. కొన్ని ప్రాంతాలలో ఆ రోగికి ఇచ్చిన చికిత్సా వివరాలను, మినీహెల్త్ సెంటర్లు డాక్టర్లకి అందజేయటం జరుగుతున్నది.

మల్టీ పర్పస్ వర్కర్లకి మహాయంగానూ, హరి నికి తోడ్పడే విధంగాను "రేడియో ఎంబుడ్స్" మినీ హెల్త్ సెంటర్లలో నియమించబడ్డారు. వీరు దాదాపు విలేజ్ హెల్త్ గైడ్‌లకి సరి సమముమయినవారు. వీరిని 1970 సం. నుంచీ అంటే మనదేశంలో ఈ స్కీము ప్రవేశ పెట్టక పూర్వమే పాలంటరీ హెల్త్ సర్వీసెస్‌లో మేము నియమించటం జరిగింది. మనమ్యానిటీ హెల్త్ వర్కర్ల స్కీము (అంటే ప్రస్తుత విలేజ్ హెల్త్ గైడ్‌ల స్కీము) 1977 అక్టోబర్ 2వ తేదీన అప్పటి కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజ నారాయణ్‌గారిచే ప్రవేశ పెట్టబడింది. అంటే దాదాపు ఏడు సం.ల పూర్వమే మేము ఈ స్కీమును చెంగల్పట్టు జిల్లాలో ప్రవేశ పెట్టటం జరిగింది. మిగతా వివరాలను వచ్చేవారం వరకిస్తాం.

— డా. కె. వెంకటేశ్వరరావు

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిక తరువాయి)

యః ఖాదేత్ క్షీరభక్షాశీ
మాక్షికేణ వచారజః
అపస్మారం మహాఘోరం
చిరోత్థం జయేద్రుజమ్

(భావప్రకాశము)

వస చూర్ణమును తేనెతో కలిపి పీలితో భోజనం చేయుచుండిన వారికి లాలాజలం లాగ పడింపు అపస్మార రోగం (మూర్ఛ) కూడా పోతుంది.

2— 4 గ్రా. చూర్ణాన్ని వాడవచ్చును.

బహ్వీం జటాక ఫలో తేన
లసేన సలోపేషితమ్
అపస్మార వినాశాయ
తుష్ట్యా వ్యాం నవిత్రత్వమ్

(భావప్రకాశము)

అతిమధురాన్ని బాగిన గుమ్మడికాయ రసంతోనూ ఆ రసంతోనే కలిపి మూడు రోజులు తాగిన మూర్ఛ తగ్గుతుంది. దీనిని మరి కొన్ని రోజులు కూడా వాడవలసియుండును. 5— 10 గ్రా. అతిమధురాన్ని వాడవచ్చును.

లిహ్ యాత్ క్షౌద్రేణ సైంధవ
చూర్ణం క్రిమి నిశమ్

(చక్రదత్తము)

తాటిబెల్లంతోగాలను చూర్ణం చేసి తేనెతో పుచ్చుకొనిన కడుపులో పుట్టు క్రిములు నశిస్తాయి.

1— 3 గ్రాముల చూర్ణమువరకూ రెండు పొర్లుగా కొద్ది రోజులు వాడవలసి యుండును.

(సశేషం)

— ఆయుర్వేద శిరోమణి రాజశేఖర శర్మ, విజయవాడ

సంప్రదాయాలను గౌరవించాలి

తెలుగుదేశం పార్టీలో ఒక తరుగుదాటు వచ్చి శ్రీ రామారావు ముఖ్యమంత్రి పదవినుంచి తొలగి పోయారని అయనని బర్తరఫ్ చేసినప్పుడు (కొందరి కతనా) అనిపించిందికాని ఆ తరువాత జరిగినదంతా, జరుగుతున్నదంతా ఈ అభిప్రాయాన్ని బలపరిచేదిగా లేదు. కాంగ్రెసు (ఇందిర) పార్టీవారూ, తెలుగు దేశంలోని అసమ్మతి వర్గంవారూ కలిసి శ్రీ రామారావుపదవినాన్ని పొందిందారని ఇంచుమించు స్పష్టంగా తెలిసిపోతోంది. శ్రీమతి గాంధీ అంటే పడనివారికి ఈ ఉదంతం బాగా పనికి వస్తోంది. శ్రీ మొరార్జీ దేశాయిని పడగొట్టినవారూ, జిల్లా పరిషత్తులలో విరాయించు– అసమ్మతులని ప్రోత్సహించి తమకి ఇష్టం లేని వారిని తొలగించినవారూ, కేంద్రంలో రామగెలిచామనుకున్న రాష్ట్రాలలో అంతకిముందే గెలిచిన ముఖ్యమంత్రులు గద్దెదిగాలన్నవారూ నేడు ఎంతో ఆవేశపడిపోతున్నారు. వారు చెప్పేదానిలో ఆక్షేపణ ఏమీలేదు కాని శ్రీ రామారావు బర్తరఫ్‌ని ఇతర విషయాలు పేటితోనూ సంబంధం లేదనుకుని దానిని మాత్రం లెక్కలోకి తీసుకోవటం సమంజసంగా ఉంటుందా అన్న ప్రశ్న ఉదయించకుండా ఉండదు.

ఈ ప్రశ్న ఉదయించినప్పుడు రెండు ముఖ్యమయిన విషయాలని దృష్టిలో ఉంచుకోవాలి. మొదటిది శ్రీమతి గాంధీ అనుసరిస్తూ వచ్చిన రాజకీయ పద్ధతులు తీరు. భారతదేశంలో పుట్టిన రాజకీయవాదులలో ఎక్కువమంది పొదుపులుకారు. కొన్ని సందర్భాలలో ఎంతో నీతి కలవారుగా పరిగణింపబడే వారు సయితం కలవరం కలిగించే విధంగా ప్రవర్తిస్తూనే ఉంటారు. అటువంటి సందర్భాలలో వారి నడవడిని సమర్థించటం కష్టం. అయినప్పటికీ ఎక్కువ మంచిచేసేవారు కొంచెం చెడుకి పాలుపడినా వహించాలి లేదా క్షమించాలి అని సర్దుచెప్పుకోవటం జరుగుతుంది. శ్రీమతి గాంధీ సంగతిచేదు. ఆమె తమ ప్రవర్తనలో ఎన్నో నీతులు చెబుతూ ఉంటారు. బలహీనవర్గాల తరపున, కొన్ని దేశాంతరపునా ఎంతయినా వాదిస్తారు. తమ అధికారాన్ని నిలబెట్టుకోవటానికి మాత్రం ఆమె ఏమయినా చేస్తారనిపిస్తుంది. శ్రీ రామారావు తొలగింపు ఆమె తమ పదవికి ప్రమాదంవచ్చిందని భయపడి చేసిన పని కొలాంది. శ్రీమతి గాంధీ ఈ భయంతో చేసిన పనులలో అతి ముఖ్యమయినవి రెండు. శ్రీ సంజీవరెడ్డిని 1969 లో రాష్ట్రపతి పదవికి జరిగినపోటీలో ఓడగొట్టటం ఒకటి. 1978లో తమ ఎన్నికల కేసు పోయినప్పుడు అత్యవసరపరిస్థితిని విధించటం ఇంకొకటి. మొదటివని రాజకీయాలలో విజయాతీలేమి ఎంతదాకా వెళ్లగలదో సూచిస్తుంది. రెండవది ఒక పవిత్రమయిన వ్యవస్థని సయితం తమ స్వంత ప్రయోజనాలకోసం నాశనం చెయ్యటానికి శ్రీమతి గాంధీ వెనుకాడలేదని తెలుపుతుంది.

అయితే, శ్రీమతి గాంధీ ఈ సమయంలో ఎంత నష్టపోయారు? శ్రీ సంజీవరెడ్డిని ఓడించటంకోసం ఆమెకి సహాయపడినవారు ఎందరు లేరు? ద్రావిడ మున్నేత్ర కజగమ్, కమ్యూనిస్టుపార్టీలూ ఈ సందర్భంలో ఆమెతో చేతులు కలపలేదా?

ఇక అత్యవసరపరిస్థితి విధింపుని తీసుకుంటే, దీనిని సమర్థించినవారు ఎందరు లేరు? వాగ్వివాదాలలో సమర్థనసంగతి అలాగ ఉంచి వోటింగులో సమర్థనమాట ఏమిటి? ఆంధ్రప్రదేశ్‌లో ఆమె ఘనంగా గెలిచారు? (1977లో, 1978లో, 1980లో.) ఉత్తరాదినకూడా శ్రీమతిగాంధీ 1977లో అపజయంపొందితే 1980లో బాలా మనాయాసంగా గెలిచి మళ్లీ ప్రధాన మంత్రి అయ్యారు. తమ పరిణామానికి పీఠ్లు కల్పించినవారిలో ప్రధములు శ్రీయుతులు దరణసింగ్, సంజీవరెడ్డి అని గుర్తుచేసుకోవటం మంచిది.

శ్రీ రామారావు ఎన్నికలలో గెలవటాన్ని ఈ పూర్వరంగాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశీలించాలి. 1983 ముందు అయన రాజకీయ చరిత్ర ఏమిటి? శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ లాగ అయన ఒక రాజకీయపక్షంతో ఒక జీవితకాలం సంబంధం పెట్టుకున్నారా? శ్రీ రామచంద్రన్‌లాగ అయన దాన ధర్మాలు చేసినవాడుగా పేరు పొందారా? అయన విజయం రాజకీయ చైతన్యం వలన వచ్చినదికాదు. అది చాలా వరకు తలనలిత్ర బ్యాహోహంమీద ఆధారపడి వచ్చిన విజయమే. కొంతదాకా శ్రీయుతులు అంజయ్య, వెంకటరామ్ వంటి వారు ముఖ్యమంత్రులు కావటం తోడ్పడి ఉండవచ్చుకాని శ్రీ నరసింహారావు కూడా వీరివలే నియమించబడిన ముఖ్యమంత్రే కదా? అయన నిష్క్రమణ అనంతరం ఇక్కడ శ్రీమతి గాంధీయే మళ్ళీ ఎందుకు గెలిచారు?

శ్రీ రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన శ్రీమతి గాంధీ చేసినప్పుడు కొందరు తప్పు అనుకున్నవనుకు బాలానే చేశారు. దగ్గిరచుట్టాలని చేరదియ్యటం, బిల్లా సరిపత్తులని తయారుచేసుకోవటం, అర్హులెన్నుల ద్వారా ఉద్యోగాలని రద్దు చెయ్యటం వగయిరా. ఇవేమీ సామాన్యప్రజలలో ఆయన పేరుకిహానిచెయ్యలేకపోయాయి (శ్రీఅంజయ్య బాలకార్యాన్ని చూసి నవ్వుకున్నవారు శ్రీ రామారావు వేష భాషలనిమాని ఏమనుకున్నారు?)

ఇన్ని ఆటేళాలు చెలరేగుతున్న ఈ తరుణంలో గత చరిత్ర కొంత నెమరువేసుకోక తప్పదు. నెమరువేసుకున్నప్పుడు తప్పు–ఒప్పుల మధ్య తేడా తెలుపుటలుపుల మధ్య వ్యత్యాసం అంత స్పష్టంగా కనపడదు. కాని, ఒక వ్యక్తి ముఖ్యమంత్రి పదవిలో ఉండాలో ఉండకూడదో తేల్చేది ఇటువంటి 'తర్క' కాదు. వోటు చేసేవారు ఒక పార్టీకి చెందినవారిలో ఎక్కువమందిని గెలిపిస్తే, అలాగ గెలిచినవారు ఒక వ్యక్తిని తమ నాయకుడుగా ఎన్నుకుంటే ఆ వ్యక్తే ముఖ్యమంత్రివదవిని ఆక్రమించతగినవారు. ఆవ్యక్తి "శాశ్వతంగా" ముఖ్యమంత్రిగా ఉండలేడు కదా? అయనని ఎన్నుకున్న శాసనసభ్యుల విశ్వాసాన్ని అయన పోగొట్టుకుంటే ఆ వ్యక్తి గద్దెదిగక తప్పదు. మళ్లీ ఎన్నికలు వచ్చేదాకా ముఖ్యమంత్రిని ఎన్నుకునేవారూ, దింపేవారూ శాసనసభ్యులే. ఈ సంప్రదాయం భారతదేశంలో స్వీకరింపబడినప్పటి నుంచీ అందరూ స్వీకరించిన సంప్రదాయాలని గౌరవించటం మొదలిడే కదా?

భారతదేశంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ అదనపక ప్రజాస్వామ్య సంప్రదాయాలనిగానే. వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలనిగానే పోషించేవారు ఎన్నికలలో గెలవటం లేదు. వాటిని నిర్లక్ష్యంచేసేవారే గెలుస్తున్నారు. అయినాసరే వాటి మీద నమ్మకం కలవాడు వాటిని విడనాడడు.

ఎగుడు దిగుళ్లు ఎన్ని ఉన్నప్పటికీ ప్రజాప్రతిభలుగా ఉన్నారు చరిత్రకలవారే, ప్రజాసేవకన్నా మించినదిలేదని నమ్మేవారే ఎన్నికల కాగలరని ఆశించాలి.....

—ఒక విలేఖరి

లేఖలు

పదార్థాలు వున్నాయని అనుకోవాలి, మరి శ్రీ ఉపేంద్ర ఆనలు ఏమి లేవని ఎట్లా వ్యాఖ్యానించారు?

షేక్. మజీబుల్, బాప్టిస్టుపాలెం, విజయవాడ–15.

శోచనీయం

అర్యా, ఈనెల 11న రాష్ట్రప్రజలు హైదరాబాదు రావాలని పిలుపునివ్వడం అసెంబ్లీ లో అన్యాయం జరిగితే రక్తపాతంకూడాదని విప్లవంజరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు హెచ్చరించడం శోచనీయం.

పదవి వ్యామోహంతో అమాయక ప్రజలను బలిచేయడమే, అమాయక ప్రజల రక్తాన్ని తివాచిగావరిచి దానిపై నడుచుకొంటు ముఖ్యమంత్రి పదవి అందుకోవాలని ఎన్.టి.రామారావుగారి కోరిక. ఈ రక్త తివాచి కొంతు ఎందరి కొడుకులు బలై పోతారో. ఎందరి అతపడుచుల మాంగల్యములు తెగిపోతాయో ఎన్. టి. రామారావు గార్కి అనవసరము. ఎన్.టి.రామారావుగార్కి కావలసినది ముఖ్యమంత్రి పదవి.

మహమ్మద్ లియాఖత్‌అలి, పి.పి. రోడ్డు, ఇంటి నెం. 7–7–6/1, విజయవాడ–584301.

కలిదిండి సమస్య

అర్యా, మా కలిదిండి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టరు రిటైరు అయిన తరువాత మళ్ళీ ఆ స్థానంలో డాక్టరును నియమించలేదు. కలిదిండిలో అయిదు ప్రవేటు వైద్యశాలలు ఉన్నవి. ఇవి ఎప్పుడు చూసిన జనంతో నిండి ఉంటాయి. చుట్టుపక్కల అనేక గ్రామాల నుండి వైద్యము కోరకు ప్రజలు కలిదిండి వస్తారు. అయితే ప్రతివారు ప్రవేటు వైద్యశాలలకువెళ్ళి వైద్యము చేయించుకోలేరుకదా.

పేపేటి రాంబాబు, ఫోన్.నెం.ఐడి–60, కలిదిండి. (కృష్ణ)

కొనసీమ శాస్త్రిగారు

అర్యా తే21–7–84ది దినపత్రికలో సుందరేశ్వరరావుగారి వ్యాసంలో శాసనసభాశాస్త్రిగారిగూర్చి విపులంగా తెలియపర్చటం మా కెంతో ముదావహం కలిగించింది.

నాలుగువేల గ్రామాలు పర్యటించి మరుగునపడిన శాసనాలను వెలికితీసి పాటిపై పరిశోధనలు జరపటం ఏ ఒక్క వ్యక్తి వలన జరిగే పనికాదు. కేవలం ఒక సాహితీవేత్త శాసనాలపై పరిశోధనలు జరిపి దేశ చరిత్రను జాతికి తెలియజేసే భారతీయ చరిత్ర పరిశోధకులలో అగ్రగామిగా నిలిచినవారు శ్రీ వి.ఎన్. శాస్త్రిగారంటే అతిశయోక్తి కాదేమో!

కొండవలస శ్రీ వి వా వ రావు, పెక్కిలి 532 202,

స్కాలర్‌షిప్పు

అర్యా, ప్రభుత్వము ఇచ్చే స్కాలర్‌షిప్‌లు వేసుకబడినవాళ్ళకు కాకుండా బాగా చదువుతున్నవాళ్ళకి కేటాయించాలి. దీనికి కారణంగా ఎంతోమంది ప్రోత్సాహములేక చదువలేకపోతున్నారు. అంతే గాక ఈ విధంగా కుల మత భేదాన్ని పరోక్షంగా ప్రోత్సహించి నట్లవుతుంది.

ఇ. శివకుమార్, యన్. యస్. కెనాల్స్, కంభంపాడు (కృష్ణా)

గుడివాడలో....

అర్యా గుడివాడ పట్టణంలోని బోరులకు మంచినీటి సరఫరా సరిగా లేకపోవడమువలన ఇబ్బంది కలుగుచున్నది. పెరుగుచున్న జనాభా కనెక్షన్లకు తగినట్లుగా పట్టణంలో నాలుగు వైపుల "ఓవర్ హెడ్ టాంకులను" నిర్మించి ప్రజలకు పుష్కలంగా మంచి నీటిని అందించగలరని "మున్సిపల్ అధికారులను" కోరుతున్నాను.

భమిరిశెట్టి విదంబరరావు, 3–216, బంటుమిల్లి రోడ్డు, గుడివాడ–521301.

ఎంత కౌలమని మా నిరీక్షణ

అర్యా, మేము సెంటర్ పెన్షనర్ అప్ ఇండియా, గుంటూరు రీజను ఆఫీసులో ఒక సంవత్సరము పాటు ఉద్యోగములు చేసిన తర్వాత రిటైరైంది అయినంటిమి. 1982 డిసెంబర్ 1న ప్రధాన మమ్మాలను తొలగించినారు. ఆతరువాత 1982 డిసెంబరు 1న ఉద్యోగులకు జి. ఓ. నెం. 4780 జారీచేస్తూ అందులో 6 నెలలు చేసినవారికి ప్రత్యామ్నాయ శాశ్వత ఉద్యోగములు కల్పించాలని చెప్పబడినది.

అయితే రెండేళ్ళుదాటినమాగురించి పట్టించుకునే నాదుడే లేకపోయినాడు. మా బ్రతుకులు విసిరేసిన ఎంగిలి విస్తరాకుల్లా తయారయినవి. అనేకసార్లు పత్రికా ప్రకటనలు ఇవ్వడమైనది. కలెక్టరుగారిని కలిసి మా విన్నపములు చెప్పుకుంటమి ఇంతవరకు మా విన్నపములు బూడిదలో కలిసిన పన్నీరులా తయారయినవి.

ఎన్. వి. సుబ్బారావు, బ్రాడిపేట, 2/17, గుంటూరు–2.

అయువెస్ క్లబ్ మచిలీపట్నం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖవారి ఆధ్వర్యంలో "మూర్ఛ మిని పేస్ ట్యూబెక్టమీ శస్త్ర చికిత్స" జరుగుతున్న దృశ్యం. (కీయుతులు డి. బి. వి. సుబ్రహ్మణ్యం (కోశాధికారి), కె. వెంకటేశ్వరరావు (జాయింట్ సెక్రటరీ), డా. కె. రాధాకృష్ణ (ప్రెసిడెంట్), డా. బాబర్ సుబ్బారావు, డా. శ్యామల కూడా చిత్రంలో ఉన్నారు.)

తణుకు తాలూకా గ్రామాలకి బియ్యం

తణుకు, సెప్టెంబరు 16: తణుకు తాలూకాగ్రామాలలో చవుక డిపోలో అమ్మకం నిమిత్తం, బియ్యం 14930 క్వింటాళ్లు, పంచదార 2530 టన్నులు, కిర్సనాయిలు 313 కి. లీ. విడుదల చేశారని తహశీల్దారు శ్రీ పి. గోపాలరావు చెప్పారు.

సెప్టెంబరు నెలకు ప్రతి వ్యక్తికార్డుకు 25 కిలోల చొప్పున బియ్యం లభిస్తారని, గోధుమలు కూడా 2 కిలోలు తీసుకోవాలని అయన చెప్పారు.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

83 వ సర్గ

త్వయిప్రవ్రజితే వీర! గురోశ్చ వచనే స్థితే
రక్షితాసహ్యతా భార్యా ప్రాణైః ప్రియతరా తవ 41

తండ్రి మాటపై విన్నింది నీవు పరివ్రాజకుడవై అడవికి వచ్చావు. ఇక్కడేనా ఎదో ప్రశాంతంగా జీవితం వెళ్లతూంది అని అనుకోడానికి ఆస్కారంలేకుండా నీ ప్రాణ ప్రియురాలు ఇల్లాలు రాక్షసుని చేతుల్లో పడి నీకు దూరమైపోయింది.

(పితృ వాక్య పరిపాలన ధర్మం అని ధర్మానికి కట్టుపడినందుకు కలిగిన సుఖం ఇది – ధర్మ ఫలం ఇది.)

తదద్యవిపులం వీర! దుఃఖ మింద్రజితా కృతం
కర్మణాద్యవనేష్యామి తస్మాదుత్తిష్ఠ! రాఘవ! 42

రఘునాథా! ఆ భార్యని తిరిగి ఏదో విధాన తెచ్చుకునేందుకు ఇంత ప్రయత్నం చేస్తూఉంటే చివరకు ఇలా పరిణమించింది. ఆ యెత్తుకుపోయిన వాడి కొడుకు ఇంత దారుణమైనచేశాడు. ఏదో ఏదో అయింది నేను పౌరుషం ఆధారంగా ఆ రక్కసుడికి బుద్ధి చెప్పి ప్రతి క్రియచేసి దుఃఖ నివృత్తి చేస్తాను. లే! లే!

ఉత్తిష్ఠ! సరఘర్దూల! దీర్ఘబాహో! ధృతవ్రత!
కిమాత్మానం మహాత్మాన మాత్మానం నావబుద్ధ్యసే 43

లే! పురుషోత్తమా! పట్టిన పట్టు వదలని నియమం నీ పేరు. సాక్షాత్ అద్యాదివతి లక్షణాలు గల మహానుభావుడవు. పామరి జన లక్షణమైన దుఃఖానికి లొంగడమేమిటి ప్రభూ! నీ ఆత్మ లోకాతీత దివ్యశక్తి సంపన్నమైనది. నిన్ను నువ్వు తెలుసుకోకుండా ఉన్నావు. లే! లే!

అయమనమతోదితః ప్రియార్థం
జనక సుతాపిధనం విరిత్యరుష్టః
స రథ గజ హయాం స రాక్షసేంద్రాం
భంకమివుపిర్విసిపాతయామి లంకామ్ 44

ఆపవిత్ర చరిత్ర జనకరాజపుత్రి పొర మరణం చూసి రోషావిష్టుడనై నీ ధైర్యం కోసం చెప్పిన ఈ మాటలు పరిలో చూపిస్తాను చూడు. నా వింటి నుంచి కురిసే శరా పోరిలో భయంకర బలముతో ఆ రాక్షసేశ్వరుడితో సహ లంకను పునాదులలోనికి పడగొట్టి భూస్థాపితం చేస్తాను. చూడువుగాని లే!

ఇది 83 వ సర్గ

[సశేషం]

దినఫలం

17–9–1984 సోమవారం శక సం. 1906–భాద్రపదం–26

* మేషం: ఎందరికో సహాయపడుతారు. కాని మీకు ఇతరుల నుండి ఇతర సహాయము కూడా చేయవలసి వస్తుంది. ప్రయత్నిస్తే మీకు కొదగిన ధనము అందుతుంది.
* వృషభం: ధనానికి ఏమాత్రం లోపం కనిపించదు. మిత్రులకో బంధువులకో సహాయం చేయవలసిన అగత్యముంటుంది.
* మిథునం: ప్రజా రంగంలో మీకు పేరు ప్రతిష్ఠలుంటాయి. చేసిన ప్రయత్నాలు ఫలించి ఉద్యోగావకాశాలు ఏర్పడుతాయి. ఆరోగ్య రీత్యా జాగ్రత్తపడాలి.
* కర్కాటకం: ప్రత్యేకంగా మీకో మంచిపనులు పూర్తిచేయాలని కొందరు ప్రయత్నిస్తారు. కొందరకు కోరిన పదోన్నతియం చేకూరుతుంది.
* సింహం: రాజకీయంగా మీరన్న మాట నెగ్గుతుంది. పనులుంటు గాయకులకు, రాజకీయానుభవం గలవారికి మేలైన దినం.
* కన్య: ఎంతో కాలంగా ఎదురుచూచి, ఆశపడిన వ్యవహారం సానుకూలం కాగలదు. రాజకీయంగా అనుకూలం. ఆరోగ్యరీత్యా మేలు సంభవం.
* తుల: మీకు గల వ్యవహార జ్ఞానం మీకు లాభదాయకమవుతుంది. పరివారంలో మీకు గౌరవము ఏర్పడుతుంది. కొత్తవారకు సభా గౌరవానికి అవకాశం.
* వృశ్చికం: అదాయమున్నది. ఏం లాభం? అంతకు అంత ఖర్చుంటుంది. కొందరకు రాజకీయరంగాన మేలున్నది. గమనించాలి.
* ధనుస్సు: ఒకానొక విషయం సుకరం గా నెరవేరగలదు. చిత్ర విచిత్రమురైన వస్తు పేకరణకు అవకాశ మున్నది. కొందరకు ప్రయాణమూలక లాభం.
* మకరం: అవకాశవాదులను గాని, స్తోత్రం చేసేవారిని గాని దూరంగా ఉంచటం శ్రేయస్కరం. రాజకీయంగా మీ మాటకు విలువ పెరుగుతుంది
* కుంభం: సభా గౌరవం రాజకీయంగా మేలు, వ్యాపారరీత్యా అనుకూలం, అప్రయత్నంగా ఆదాయం, కుటుంబసౌందానికి అవకాశమున్నది. గ్రహించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

'అక్రమ పద్ధతులను ప్రజలు సహించరు'

మచిలీపట్నం, సెప్టెంబరు 16: విశ్వాస ప్రకటనకు ముందు జరుగనున్న దురుద్దేశ్యంతో అసెంబ్లీ సమావేశాలను పొడిగించడానికోసం నాదెండ్ల కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. కుంటి సాకులతో సమావేశాలను పొడిగించి అక్రమ పద్ధతుల ద్వారా శాసనధ్యురాలను వలలో వేసుకోవాలని ప్రయత్నాలను ఆంధ్రులు సహించరని జిల్లా కార్యదర్శి (అభివృద్ధి) పమిలి నాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు హెచ్చరించారు.

కప్పులేని పోలీస్ స్టేషన్

బందరు సెప్టెంబర్ 16: గత మాసంలో కూలిపోయిన రాబర్ట్సన్‌పేట పోలీస్‌స్టేషన్ షెడ్డు ఇంతవరకూ నిర్మించలేదు. గోడలు లీకులు తీసి ఎప్పుడు పడతాయో అని పోలీసులు భయపడుతున్నారు. గోడలపైనే కప్పు వేస్తే ఎప్పుడోపెద్ద విషాదవార్త వచ్చే ప్రమాదముందని భావిస్తున్నారు. (వి)

ప్రతిష్ట కాపాడండి

కిర్లంపూడి, సెప్టెంబరు 16: రాష్ట్ర శాసనసభలో ఏమి జరుగనున్నదో అని ప్రజాలోకం ఎదురు చూస్తున్న సమయంలో శాసన సభ్యులకు సభా గౌరవాన్ని, రాష్ట్ర పరువు ప్రతిష్ఠలు కాపాడవలసిందిగా శ్రీ ఎస్. ఎస్. రామకుమార్ ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

10 భోగినాడు ఉదయం వచ్చాడు రామచంద్రరావు.

తలంటుకుని, కొత్తచీర కట్టుకుని, అతనికి పలగి నమస్కరించింది నీలి.

"అరె! నా కెందుకు! దేముడికి పెట్టి' వారింపుగా అంటూ కొబ్బ పళ్ళంకు బరువుకున్నాడతను.

"తః పదిరోజులూ ఎలా ఉన్నారు! నేను గుర్తురాలా!" అన్నదామె.

"ఎందుకు గుర్తురావు! బామ్మకు మళ్ళీ జ్వరమొచ్చిందో రెండురోజులు నువ్వు లేవుగదా! చాలా ఇబ్బందిపడిపోయాం. కొమేశ్వరక్కయ్య కూతురొచ్చి నంది పెట్టింది. ఇప్పుడైనా....బామ్మకిలా నాతో పోటీకొచ్చిందికి రమ్మంటే రావటమే. ఏమిటో....ఆవిడ ఇల్లు వదిలిపెట్టి ఎక్కడికీరాదు. పండిగ అవగానే వచ్చేసెయ్యి నువ్వు నాతోటి. ఆవిడా పెద్దావిడయింది. ఒక్కతే చేసుకోలేదు." అన్నాడతను.

"నీలా నువ్వులేవి ఆ ఇంటికి రావాలనే అనిపించలేదనుకో. నాకుమీదాం కూడా యుగంలాగే గడిచింది. వచ్చెయ్యి నీలా. నాకోసం. నేనుండలేను నిన్నొదిలి." అంటూదగ్గ ఆళ్ళపడిరదామె. పదిరోజుల విరహమైనా అతనితో నింపిత్తు మార్పు తేలేదు! ఇహ తః జీవితమంతే!

వేంతగ మూడురోజులూ ఆమెకు విరాళక్తిగానే గడిచింది.

మొక్కమనుకోకుండా రామచంద్రం ప్రయాణమయ్యాడు. నీలిమ కూడా కలవమని మామగార్ని అడిగాడు.

"అన్నా....నేనూ....నేనుకలతో వెళ్ళమ." చిన్నగా అన్నది నీలి.

పుగాకు పొయిలు తీసి జిడ్డుచుట్టుకుని, దాని కోన కొరికి తువుక్కున ఉమ్మేస్తూ "కర్మాలే పేడతాహ!" అన్నాడు రామచరావు.

గుమ్మన్నామకు నిండాడి కలవలయిపుని, కొలిబాటన నీలితో నేలకురాస్తూ "నేను అక్కడికి అకలంవెళ్ళను. పూర్తిగా ఇక్కడే ఉండిపోతాను." అన్నదామె.

రామచరావు తిరిక్కపడ్డాడు. నీలిగిందిన అగ్గిముల్ల తడబడి ఆరి పోయింది.

"ఏమిటి మన్నవేదీ! ఒంటిమీద తెలివుందే! మాట్లాడుతున్నావా! దేవుడు జాంటి మనిషనకు...!"

"పోబి దేముడే, కలవలేదని రాతివిగ్రహాం, నరైకి అకలమాకం."

"ఏమేవ్....ఓమాటిలాగా!" అంటూ గొంతుకేక పెట్టాడు రామచరావు.

"పొయిలు' తిరిక్కపడి పరిక్కుకుంటారు" అంటూ పక్కింటి రామలక్ష్మి పిలి ముద్దుకూతురేదో వాగుతోంది దూరు." అన్నాడాయన.

"పిలుచు నీలా!" అన్నదామె.

"....."

"మాట్లాడవేం!"

"....."

"ఎమిటబడి పెళ్ళంకొట్టవే రాయలా! మీర్నిజ చెప్పండి."

"నాకు తెలీదు. జోస్యం అడగు!" అన్నదాయన.

పిలవబోయాడు. ఇద్దరికిద్దరే మొండిపటాలు అవతలతను ప్రయోజకి పెట్టుకున్నాడు. నీలిమప్పి నద్దాలి వంటంట్లోకి రా నీలా." అంటూ నిలిమను లోపలికి తీసుకెళ్ళి పీటవాల్చి కూచోబెట్టి తనూ కూర్చుంటూ "నీకు నువ్వన్నా, ఏం కావాలి?" అన్నది రామలక్ష్మి లాలనగా.

తల్లి గుండెల్లో కలదాచుకుని బావుకమంది నీలిత.

"ఎందుకేందుకు! ఏమయిందే! అతనేమన్నా అన్నాడా!"

"....."

"చెప్పరాదే నాకైనా తెలుస్తుందదమ్మా."

వెక్కిళ్ళు మధ్య ఆగిఆగి తన అవంతత్వ్రతనంతా వెళ్ళగక్కుతుంది నీలిత.

అంతా విని జవ్వేస్తూ "దుంపతెంపావుగదే ఇంతా ఎమిటోనని పాడిలి పడ్డాను. బాల్లే ఊరుకో. ఇవన్నీ ఓ సమస్యలా! ఎవరైనా వింటే నవ్వి పోగలరు." అన్నది రామలక్ష్మి.

తల్లి అంత తేలికగా తీసిపారెయ్యటం నచ్చలేదు నీలితకు ఉక్రోశం మూటకొట్టింది.

"నన్ను ఏమేవ్....ఒసేవ్ అని పిలుస్తాడు. పేరుపెట్టి పిలవడు." అన్నది నీలిత.

"మీ నాన్నగారు మాత్రం నన్ను ఏమేవనన్న పేరెట్టిపిలిచారా! ఏమేవ్ ఒసేవ్ అనే అంటారు."

"ఒక్కసారి కూడా సరదాగా....సరసంగా మాట్లాడరు. ఆ పైమీద తప్ప నామీద చెయ్యే వెయ్యరు.

"మీ నాన్నగారు కూడా అంతే."

"మీ తరం వేరమ్మా మీ కోరికలు పరిమితాలు."

"అపరిమితమైన కోరికలతో మీరేం సాధిస్తున్నారే! నన్నని కావరాల్ని కవిపోవి పిచ్చి ఆలోచనలతో కూలదోసుకోటమా!"

"నువ్వలా ప్రతిది కొట్టిపారేస్తుంటే ఎలా చెప్పను! నేనేమన్నా కోర కాని కోరికలు కోరానా! నేనీతరం యువతిని అతనూ ఈతరం యువకుడిలా ఉంటాడని కోరుకోటం తప్పా! నువ్వు నాన్న ఒకే తరానికి చెందినవాళ్ళు. అందుకే నువ్వు పరిపెట్టుకోగలిగావు. నీ అలోచనలంతవరకే తిన్నాయి గనక, నీకు అవంత్యత్తిలేదు."

"నువ్వుయోత్రం నాలాగా ఎందుకుండగూడదూ! నీకేం తక్కువ! అతను నీమాట కెదురుచెప్పడు. తినకుడవా పోలేకుంది. ఎవరిపోరూ లేదు. ఇది చాలదా! పాత్రమ మించిన కోరికలు కోరితే వృధాగా నిరాశపడటమే తప్ప ప్రయోజనంలేదు. పిచ్చిపిచ్చి ఆలోచనలు కట్టిపెట్టు.

(ఇంకావుంది)

అందాల విహంగాలు

అందమైన పక్షులు ఆకాశంలో ఎగురుతూ పుంటుంటే, ఆ దృశ్యాన్ని మనం చూస్తే ఆనందంతో పులకిస్తాం. పక్షుల్ని పెంచడం కూడా ఒక కళే. జాగ్రత్తగా ప్రేమగా పెంచిన మొదట పక్షుల్ని మనకి తుర్రే తీసుగ గలవు. రామచిలుకలు ఆకుపచ్చగా అందరగా వుంటాయి. జ్యోతిష్యశాస్త్రంలో ఈ చిలకలు ఉపయోగ పడడం మనం నిత్యం గమనిస్తూ వుంటాం.

పూర్వం పొపురాల ద్వారా ఉత్తరాలు పంపించేవారు. ప్రపంచంలో మొత్తం మీద 60 వేల రకాల పక్షులున్నాయని అంచనా. దేశ విదేశాలలో నైతిక విహారిలే పక్షులు చింత చిగుర పూపొలతో మూడ ముచ్చటగా వున్నాయి. మన జాతీయ చిహ్నం నెమలి, మన పురాణాలలో నైతికం గలిగిన పక్షిని దేవుడుగా త్రి పూజిస్తూంగా నెమలి, కుమారస్వామి, సరస్వతి దేవినికు, కాక కనగ్రహానికు, స్థిరమైన వాహనాలుగా నిలిచాయి. ఇవన్నీ పక్షి జాతికి చెందినవే!

— ఎల్. పి. చంద్ర

పాలకొల్లు సాహితీ సౌరభాలు

పాలకొల్లు, సెప్టెంబరు 16 : శ్రీమతి శ్రీ క్షీర రామలింగేశ్వరస్వామి వోరియంటల్ డిగ్రీ కళాశాల, శ్రీ పోతనా మహాత్య పీఠాల సమన్వయాధ్యక్షులలో ఆగస్టు 30 నుండి ప్రారంభమైన త్రిదినం గణపతి సహస్రాత్మ సాహిత్యోత్సవాలు' అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ విజయుడు సమర్పించారు మొదటి రోజున సభలో కళాశాల అధ్యక్షులు శ్రీ దేవరా శ్రీ రామారావు అధ్యక్షతన శ్రీమంతుల మూర్తిశాలిమణిమూర్తి 'ప్రేమధ్యాన్నతల, శ్రీకృష్ణుడూ గోపికలు'పు గూర్చి ప్రసంగించారు. కళాశాల సభలో శ్రీ కొడాలి నిర్వహణ

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఎన్టీఆర్ శ్రీనివాసులురెడ్డి మహేంద్రనాథ్ ఆనంద గజపతిరాజు జానారెడ్డి ప్రతిభా భారతి షాకిర్ రామకృష్ణుడు హరిరామ జోగయ్య

ఎన్టీఆర్, మంత్రుల ప్రమాణ స్వీకారం

(1వ పేజీ తరువాయి)

ణం చేశాక హాలులోని ప్రేక్షకులు ఈలలువేసి తప్పట్లుకొట్టి "ఎన్. టి. ఆర్ జిందాబాద్" ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి" అంటూ తిరిగి నినాదాలుచేశారు. ప్రమాణ స్వీకారం అయిన పిదప శ్రీ రామారావు గవర్నర్‌తో కరచాలనంచేసి ఆయన ప్రక్కనగల కుర్చీలో ఆసీనులయ్యారు.

అనంతరం ఒక్కొక్కమంత్రి ప్రమాణం చేసిన పిదప గవర్నర్‌కు ఆ విశ్వాస ముఖ్యమంత్రికి కరచాలనం చేశారు. కొందరు మంత్రులు ముఖ్యమంత్రిని అనందంతో కౌగిలించుకొన్నారు.

సాయంత్రం 3-45 గంటలకు ప్రారంభమైన ప్రమాణ స్వీకారోత్సవం సుమారు 4-10 గంటలకు ముగిసింది.

ఈ ప్రమాణ స్వీకారానికి హాజరైన తెలుగు దేశం శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రతిపక్ష నాయకులు, వివిధ పార్టీల వారితో రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలు కిటకిటలాడిపోయింది.

ప్రమాణ స్వీకారోత్సవ సమయంలో మైకులు పనిచేయక పోవడంతో మంత్రులు చేసిన ప్రమాణ స్వీకారాలు వినపడలేదు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తెలుగు దేశం పార్టీ వారితోబాటు కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు శ్రీయుతులు చండ్ర రాజేశ్వరరావు, ఇంద్రజిత్ గుప్త, ఇంద్రజిత్ సిన్హా, రజబ్ అలీ, ఎన్. శివప్రసాద్, వువ్వాడి నాగేశ్వరరావు, ఎస్. రామచంద్రారెడ్డి, ఎం. రామకిషన్‌రావు, టి.జి.పి. నాయకులు శ్రీయుతులు పి. వి. చలపతిరావు, ఎం. వెంకయ్యనాయుడు, బండారు దత్తాత్రేయ, బంగారు లక్ష్మణ్, జనతాపార్టీ నాయకులు శ్రీ పి. దాబుల్‌రెడ్డి, శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, పి.డి.ఎస్. నాయకుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యుడు శ్రీ కె.పి. రెడ్డయ్య, సీనీనటుడు శ్రీ మురళీ మోహన్ ప్రభృతులు హాజరయ్యారు.

హైదరాబాదు రైల్వేస్టేషన్ నుండి మూడు పర్లాంగుల దూరంలో గల రాజ్‌భవన్ వరకు గల రోడ్ ఇరుకవేస్తే రాలకుండా ఉండేలా జనంతో నిండిపోయింది

హైదరాబాద్ స్టేషన్ నుండి ఐయలుదేరిన ఒక పాసింజర్ రైలును జనం రాజ్‌భవన్ వద్ద నిలిపివేసి, బోగీలతోబాటు రైలు ఇంజనుపైన బోగీలపైన ఎక్కి రాజ్‌భవన్ నుండి రాబోయే శ్రీ రామారావుకోసం ఆసందంతో వేచియూశారు. లారీలో, బస్సులో, ఇతర మోటారు వాహనాలలో తెలుగు దేశం, సి. పి. ఐ. కమ్యూనిస్టు పార్టీల తెండాలో జనం అమితోత్సాహంతో శ్రీ ఎన్. టి. ఆర్. కు అనుకూలంగాను మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్లకు వ్యతిరేకంగాను నినాదాలు చేశారు. అనేక మంది సుదుటకుంకుమ బొట్లు పెట్టుకొని ఒకరిపై ఒకరు వివిధ రంగులు జల్లుకుంటూ రాజ్‌భవన్ రోడ్‌పై నృత్యాలు చేశారు.

ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి గౌరవార్థం గవర్నర్ రాజ్‌భవన్ అతిథి గృహంలో ఇచ్చిన అల్పాహార విందుకు ముఖ్యమంత్రి అయిన మంత్రి వర్గ సహచరులు ఎలువురు అతిథులు హాజరయ్యారు.

రాజీనామాచేసిన నాదెండ్ల భాస్కరరావు

గవర్నరుచర్య రాజ్యాంగవిరుద్ధం: నాదెండ్ల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16:

బర్తరఫ్ అయిన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును గవర్నర్ తిరిగి మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించడం రాజ్యాంగ విరుద్ధంకాదని, ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావుకు శాసన సభలో మెజారిటీ వున్నట్లు గవర్నర్ ఏవిధంగా అభిప్రాయపడ్డారో తెలియదని శ్రీ భాస్కరరావు అన్నారు. తానువూర్వపు గవర్నర్‌కు బాగానం చేసినట్లుగా గడువుకు ముందే శాసనసభ సమావేశం ఏర్పాటు చేశామని తన మంత్రివర్గంపట్ల విశ్వాస ప్రకటనచే తీర్మానం సభముందు వుందని తుంగానే గవర్నర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామారావును మంత్రివర్గం ఏర్పాటు చేయమని కోరడంలో ఆయన ఎన్. టి. ఆర్. కు మెజారిటీ వున్నట్లు ఏవిధంగా నిర్ధారణకు వచ్చారో తెలియ లేదని శ్రీ భాస్కరరావు అన్నారు.

శాసనసభలో ఎవరికి మెజారిటీ వుందో నిర్ధారించవలసిన వారు సభాపతి మాత్రమేనని శ్రీ భాస్కరరావు అన్నారు. 1979లో కేంద్రంలో జనతా ప్రభుత్వం పతనమయినప్పుడు రాష్ట్రపతి ముందుగా శ్రీ జై.పి. యాదవ్ (కాంగ్రెస్) ను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించారని ఆయన రాకపోవడంతో శ్రీ చరణ్ సింగ్‌ను ఆహ్వానించడం జరిగిందని శ్రీ భాస్కరరావు గుర్తు చేశారు.

అదే విధంగా ఇప్పుడు తన రాజీనామాను గవర్నర్ కోరినప్పుడు తన తర్వాత కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ మదన్ మోహన్‌ను గాని మరెవరినైనా గాని, గవర్నర్ మంత్రివర్గం ఏర్పాటుకు ఆహ్వానించి వుండవలసిందని శ్రీ భాస్కరరావు అన్నారు. శ్రీ ఎన్. టి. రామారావు మెజారిటీ కోల్పోయినందునే అప్పటి గవర్నర్ ఆయనకు ముఖ్యమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేశారని, ఇప్పుడు 66 మంది తనకు మద్దతు ఇస్తుందిగా ఎన్. టి. ఆర్. కు 138 మంది మద్దతు వుందని కావున శ్రీ రామారావు మెజారిటీ పార్టీ నాయకుడు ఎలా కాగలరని శ్రీ భాస్కరరావు ప్రశ్నించారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీ మద్దతు ఇప్పటికీ తమకు వుందని శ్రీ భాస్కరరావు అన్నారు. ఆదివారం ఉదయం తాము గవర్నర్‌ను కల్సుకున్నప్పుడు, తమ మంత్రివర్గంపై విశ్వాసం ప్రకటించే తీర్మానం సభ ముందు వుందని చెప్పామని ఆయన కొంచెం వాద పడుతున్నట్లు అనిపించిందని ఆయన అన్నారు. అయితే తన రాజీనామా వెనుక ఢిల్లీలో ఎవరి ప్రోద్బలమయినా వుందని తాము అనుకోవడం లేదని శ్రీ భాస్కరరావుతెల్పారు.

శ్రీ భాస్కరరావు శాంతి భద్రతలు నగరంలో పరిణామాలు గురించి గవర్నర్ వ్రాసిన లేఖ వివరాలను కూడా పత్రికల వారికి వివరించారు. అందులో తాము ముఖ్యమంత్రిగా పదవి స్వీకారానంతరం నగరంలో చెలరేగిన మత కల్లోలాలు సంఘ విద్రోహశక్తుల స్వైర విహారం, రాష్ట్రంలో శాసన సభ్యులను అక్రమ నిర్బంధమేగాక వారిని రాష్ట్రంలో వెలవడకు కూడా ఎలా తీసుకుపోయాంది శ్రీ భాస్కరరావు ఆ లేఖలో వివరించారు.

తమకు అప్పగించిన కార్యక్రమం అంతే ముందుగానే శాసన సభను సమావేశ పరచడం, తన మద్దతు దారులైన ఎం. ఎల్. ఎ. లను శ్రీ ఎన్. టి. ఆర్. రామకృష్ణా స్టూడియోలో అక్రమంగా నిర్బంధించిందుగురించి శ్రీ భాస్కరరావు గవర్నర్‌కు వ్రాసిన లేఖలో ప్రస్తావించారు. ప్రజా స్వామ్యంలో తనకు విశ్వాసాన్ని మరింత ద్రుఢపరచి శాసన సభ్యులకు ఇప్పటికైనా స్వేచ్ఛ లభిస్తాందనే ఉద్దేశంతోనే. తాము తన మంత్రి మండలి రాజీనామా చేస్తున్నామని తమ రాజీనామాను ఆమోదించవలసిందని శ్రీ భాస్కరరావు గవర్నర్‌ను కోరారు.

శాసన సభలో తెలుగుదేశం పార్టీ సభ నాయకుడుగా తామే కొనసాగుతామని శ్రీ భాస్కరరావు అన్నారు. పార్టీ కార్యవర్గాన్ని ఒకటి రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఒక ప్రశ్నకు శ్రీ భాస్కరరావు జవాబిస్తూ తమ నాయకత్వాన వున్నదే అసలైన నిసలైన తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. తెలుగుదేశం ప్రాంతీయ పార్టీ తమ "మానసిక చిద్ధి" అని ఉటలో నినిమా సూటింగ్‌లో వున్న శ్రీ రామారావును అప్పుడు తాను అహ్వానించానని శ్రీ భాస్కరరావు తెల్పారు.

తాము శ్రీ రామారావును గాని, మరెవరిని గాని పార్టీ నుండి బహిష్కరించబోమని. వారుకూడా తమ పార్టీకి చెందిన వారని వారే తమను తమ వర్గాన్ని బహిష్కరించినట్లు చెప్పుకుంటున్నారని శ్రీ భాస్కరరావు అన్నారు. ఇప్పటికే వారు తమ పార్టీకి చెందిన వారేనని వారిని తమ సోదరులుగానే భావిస్తున్నామని శ్రీ నాదెండ్ల భాస్కరరావు అన్నారు. తాముంతా తె. దే. టికెట్‌పై గెలిచామని పార్టీ ప్రణాళికకు తాము కట్టుబడి వుని చేస్తామని ఆయన అన్నారు.

ఆగస్టు 14, 15. తేదీల్లో తె. దే. శాసన సభ్యులు శ్రీ ఎన్. టి. రామారావు స్థానంలో తనను శాసన సభ పార్టీ నాయకుడుగను పార్టీ అధ్యక్షుడుగను ఎన్నుకొన్నారని శ్రీ భాస్కరరావు చెప్పారు. శ్రీ ఎన్. టి. ఆర్. వంశ పాలన, కుటుంబపాలన అనుసరిస్తూ తనటంగా వ్యవహరించే తీరుకు లెజిస్లేచర్లు, కార్యకర్తలు విసుగు చెందడం వల్ల శ్రీరామారావు పూర్తిగా బి. జె. పి దానిమిత్రుల పట్ల మొగ్గు చూపడం పార్టీలో ఎవరికీ ఇష్టంలేక, తనను, పార్టీ నాయకుడుగా ఎన్నుకొన్నారని శ్రీ నాదెండ్ల వివరించారు.

తెలుగు దేశం పార్టీ, ఈ ప్రాంతం అభివృద్ధి సాధనకు ఏర్పడిన పార్టీ అని జాతీయ వ్యవహారాలతో నిమిత్తం లేకుండా ఈ ప్రాంత సర్వతోముఖ వికాసానికి ఏర్పడిందని, శ్రీ రామారావు బి.జె.పి.తో మొగ్గు చూపడం తమ కెవరికీ ఇష్టం లేక ప్రాంతీయ ప్రతిపాదిక మైన పార్టీని పటిష్టం చేసుకోవాలని తామంతా నిర్ణయించామని- 1982 మార్చి 29న ఇదే సిద్ధాంతంపై పార్టీ ఏర్పడింది అయన అన్నారు.

దౌర్జన్య పద్ధతుల్లో లెజిస్లేటర్లను విడుదల చేయడానికి ముఖ్యమంత్రిగా తాను ప్రయత్నం చేయలేదని శ్రీ భాస్కరరావు అన్నారు, అన్ని శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతులనే జరగాలని తమ అభిమతమని శ్రీ భాస్కరరావు వక్కాణించారు. శాసన సభ్యులను బందీలుగా చేయకుండా, తాము ప్రజాస్వామ్యానికి తగిన మూలం చెల్లించామని శ్రీ నాదెండ్ల అన్నారు. శాసన సభ్యులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం వెలిబుచ్చాలన్నదే తమ అకాంక్ష అని ఆయన అన్నారు.

శ్రీ ఎన్ టి. ఆర్. శాసన సభ్యులను సభకు సైనిక దళాన్ని తీసుకువచ్చి తీసుకు వెళ్లవారని అది తమ పద్ధతి కాదని శ్రీ భాస్కరరావు అన్నారు. ఈ పద్ధతి మంచిదని దేశ ప్రజలు అనుకుంటే మనం ఎక్కడికి పోతామో భగవంతుడికే తెలియాలని శ్రీ భాస్కరరావు చెప్పారు. శ్రీ ఎన్. టి. రామారావు అనుసరించిన ఈ దాడుల ప్రజాస్వామ్య విరుద్ధధోరణిని శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక్కరే ఖండించారని శ్రీ భాస్కరరావు పేర్కొన్నారు.

శ్రీ రామారావు అనుసరించిన పద్ధతులను ప్రస్తుతించిన ప్రతిపక్షం వారికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు లేదని, వారు రాజ్యాంగాన్ని పాటించరని వారు దేశ సమైక్యతకు ఏమి కాపాడగలరని శ్రీ నాదెండ్ల ప్రశ్నించారు. ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పడిన తమ పార్టీ అధ్యక్షతనలోనే పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

20 వ తేదీన శాసన సభ సమావేశంలో శ్రీ ఎన్.టి.ఆర్. ప్రతిపాదించే విశ్వాస తీర్మానాన్ని ఓడిస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా, "మేము పదిని పెడతానను కోవద్దు" అని శ్రీ నాదెండ్ల బదులు చెప్పారు.

తమ 30 రోజుల పాలనలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ఉద్యోగులు, అల్ప సంఖ్యాక వర్గాలు, రైతులు, విద్యార్థులు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అనేక పథకాలు రైకొన్నామని ఆయన చెప్పారు.

అగస్టు 15వ తేదీన గవర్నర్ వద్ద తమకు మద్దతుగా సంతకం చేసి లెజిస్లేటర్లు ఉత్తరాలు ఇప్పటికైనా తిరిగి రాగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

తాము, తమ మంత్రివర్గ సహచరులు రాజీనామా చేసిన వెంటనే ప్రభుత్వ కార్లు వాపసు చేయడం జరిగిందని, కార్పొరేషన్ అధ్యక్షులుగా నియమించబడిన వారు కూడా వెంటనే కార్లు వాపసు చేశారని శ్రీ భాస్కరరావు తెల్పారు.

కుటుంబపాలన ప్రజాస్వామ్య పద్ధతి కాదని, దాని నెవరూ సహించరని శ్రీ భాస్కరరావు చెబుతూ, బహిరంగసభల ద్వారా కత్తిపోట్లు "ఎవరు హీరో, ఎవరు విలన్" అనేది స్పష్టం చేస్తామని అన్నారు. కొన్ని పత్రికలు పక్షపాత ధోరణితో వ్రాస్తున్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కుట్ర: ఎడిటర్స్ గిల్డ్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యకలాపాలు చూడటానికి జాతీయ, అంతర్జాతీయ పత్రికా విలేకరులను అనుమతించక పోవడం ఒక పెద్ద కుట్ర అని. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఆ ప్రతిష్టాకర మైన సంఘటనల గురించి పూర్తి వివరాలను పత్రికలు పాఠకులకు తెలియచేయకుండా ఈ పని చేశారని ఎడిటర్స్ గిల్డు ఆఫ్ ఇండియా విమర్శించింది.

ఈ సంస్థ కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని కార్యదర్శి శ్రీ కె నరేంద్ర పత్రికలకు విడుదల చేశారు.

పార్లమెంటరీ, రాజ్యాంగ వ్యవస్థలను విచ్ఛిన్నం చేయడానికి, పరైన సమాచారం ప్రజలకు అందకుండా చేయడానికి ప్రమాదకరమైన, హేయమైన పద్ధతులు అనుసరించబడుతున్నాయని తమ గిల్డుకు చెందిన ఇద్దరు సభ్యుల బృందం హైదరాబాద్ వెళ్ళి వచ్చిన అనంతరం ప్రకటించిందని ఈ తీర్మానంలో తెలిపారు. ఈ బృందంలో శ్రీ నరేంద్ర, శ్రీ కులదీప్‌నయ్యర్ సభ్యులు.

ఎన్. టి. ఆర్. కు గవర్నర్ లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 16:

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు ఆదివారం ఉదయం వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు:

"ప్రియమైన శ్రీ ఎన్.టి. రామారావు. మీరు శాసన సభలో అధిక సంఖ్యాబలంగల పార్టీ నాయకుడిగా నేను సంతృప్తి చెందాను. ఆంధ్రప్రదేశ్ కొత్త మంత్రి మండలి ఏర్పాటు చేయడంలో నాకు సహాయ పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను.

"అయితే మీరు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసిన నెలరోజుల కాలంలో శాసన సభలో మీ మెజారిటీని నిరూపించవలసిందిగా కోరుతున్నాను.

గౌరవపూర్వకంగా
మీ
శంకర్‌దయాళ్ శర్మ,
"గవర్నర్."

క్లాసులోనే విద్యార్థిని దారుణ హత్య

తంజావూరు, సెప్టెంబరు 16:

ఇక్కడి హయ్యర్ సెకండరీ స్కూల్లో చదువుతున్న 16 ఏళ్ళ వాలికను అమెతోటాటు చదువుతున్న ఓ అబ్బాయి క్లాసులోనే పొడిచి చంపాడు.

ముద్దాయిని పోలీసులు అరెస్టు చేశారు.

పాఠశాలకు సెలవిచ్చేశారు. అసలీ మాతుకానికి ఎందుకు పాల్పడింది వివరాలు తెలియలేదు.

లంచం పట్టిన ఫారెస్ట్ రేంజి అధికారి అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 16:

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా ఉడ్‌వల్ గ్రామానికి చెందిన దివ్యాటి ఫారెస్టు రేంజి అధికారి రూ. 300 లంచం పట్టినందుకు అవినీతి నిరోధక శాఖవారు అరెస్టు చేసి, స్వంతపూచీ మీద విడుదల చేశారు. అయనను సస్పెండు చేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు.

ఒక వ్యవసాయ దారుడు రెండుబండ్ల వంట చెరకును అక్రమంగా తొలగిస్తూ ఉండగా ఆ వ్యక్తిపై చర్య తీసుకోకుండా ఉండటానికి రేంజి అధికారి లంచం అడిగి పుచ్చుకున్నారు.

బాగారెడ్డి పరిస్థితి మెరుగు

హైదరాబాదు, సెప్టెంబర్ 16:

శాసన సభ సభాపతి పదవికి రాజీనామా ఇచ్చి గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శ్రీ బాగారెడ్డి పరిస్థితి మెరుగయిందని ఆసుపత్రి అధికారులు చెప్పారు. గుండెకాయ మామూలుగానే పని చేస్తున్నదని రక్తపుపోటు అదుపులోకి వచ్చిందని తెలిపారు. ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరమని సలహా ఇవ్వబడింది.

ప్రజాస్వామ్యానికి గెలుపు: ప్రతిపక్షాలహర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్ టి. రామారావు తిరిగి నియమించబడటం ప్రజాస్వామ్యానికి మన విజయమని, రాజ్యశక్తిపై ప్రజాశక్తి సాధించిన గెలుపని ప్రతిపక్షాలన్నీ హర్షాన్ని వ్యక్తం చేశాయి.

"న్యాయం జరిగింది. సత్యం గెలిచింది" అని మాజీ రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అన్నారు. ప్రజల ఆశలు, ఆశయాల మేరకు నడుచుకోవడానికి గత 30 రోజుల విచారకరమైన అనుభవం శ్రీ రామారావుకు పాఠపడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో, దేశం అంతటా ప్రజాధిక్యం చివరకు క్రమ్మోలిందైన విజయాన్ని సాధించినందుకు తాను సంతోషిస్తున్నానని నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వ్యాఖ్యానించారు. గాంధేయకారం తర్వాత తెలుగు రేణులు ప్రసరించాలని ఆయన అన్నారు.

ఈ వార్త బాలకాలానికి విన్న మంచి వార్త అని బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ ఏ. బి. వాజపేయి అన్నారు. "రాజ్యశక్తిపై లోకశక్తి గెలిచింది, ప్రజల వాణి మన్నించబడింది," అని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ జగ్జీవన్‌రాం వ్యంగ్యధోరణిలో సరైన నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెల్పారు. తెలుగుదేశం శాసన సభ్యులు ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ తమ పార్టీ పట్ల విధేయులుగా ఉన్నందుకు, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టినందుకు దేశం యావత్తు వారికి ప్రణామాలు అర్పిస్తున్నదని ఆయన అన్నారు.

ఎడుటే వాడు బెదిరించినప్పటికీ, పెద్ద మొత్తాలలో డబ్బు ఇవ్వజూపినప్పటికీ ప్రాతపదిక ప్రజాస్వామిక నైతిక విలువలకు కట్టుబడి ఉన్న 'తెలుగుదేశం', ఇతర పార్టీల శాసన సభ్యులను చూసి దేశం యావత్తు గర్విస్తున్నదని లోక్‌దళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

డి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. బహుగుణ ఆంధ్రప్రదేశ్ ప్రజలను అభినందించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తులపై ఆంధ్ర ప్రదేశ్ ప్రజల విజయం అన్నారు.

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ప్రజలు ఇప్పటికీ అప్రమత్తంగా ఉండాలని, ఇలా జరగటం ఇదే అఖరు సారి కాదని, కాంగ్రెస్ (ఐ) కి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకంలేదని చెప్పాడు. 20వ తేదీన జరపబోయే 24 గంటల 'బంగ్లాబంద్' విరమించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో జరగకోడు ప్రభుత్వం రాజీనామా చేసి తిరిగి ప్రజా ప్రభుత్వం వచ్చినందుకు తాను సంతోషిస్తున్నానని బెంగుళూరులో కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణా హెగ్డే వ్యాఖ్యానించారు.

బొంబాయిలో కాంగ్రెస్ (ఎస్) అధ్యక్షుడు శ్రీ శరద్‌పవార్ మాట్లాడుతూ ఇది ప్రధానికి ఆమె విధానాలకు చెంపపెట్టని అన్నారు.

ఇది భారత ప్రజల విజయమని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను శాసన సభ్యులు వారి నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావును ఆయన అభినందించారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ప్రజాస్వామిక ప్రమాణాలను పునః ప్రతిష్ఠించడంలో ఇది పరలయిన తర్వ అని వర్ణించారు.

క్రమపు ముఖ్యమంత్రి శ్రీ నృపేన్ చక్రవర్తి తన హర్షాన్ని ప్రకటిస్తూ ఆప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

హైదరాబాదులో సి. పి. ఐ. కేంద్ర కార్యదర్శివర్గం సమావేశమై ఎన్టీ ఆర్ పునః నియామకంవల్ల హర్షాన్ని ప్రకటించింది. అయితే ఆప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

తమ ప్రజాస్వామిక రాజ్యాంగ హక్కులకు పరిరక్షణకు పోరాడుతున్న పోరాటంలో ఇది కనివిని ఎరుగని విజయం అని ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా అన్నారు.

మార్క్సిస్ట్ కమ్యూనిస్టుపార్టీ, రాష్ట్ర సమితి కార్యదర్శివర్గం ఎన్టీ ఆర్ పునః నియామకం యావత్తు తెలుగుప్రజల దేశప్రజల విజయమని ప్రజాస్వామ్య ఉద్యమానికి కూడా ఇది విజయమని పేర్కొన్నారు.

శ్రీ రామారావును ప్రభుత్వం ఏర్పాటు చేయమని ఆహ్వానించిన వార్త తెలియగానే విజయవాడలో ప్రజలు బాణాసంచా కాల్చారు, మిఠాయిలు పంచి పెట్టారు.

పరంగల్‌లో ప్రజలు ఆనందోత్సాహంతో రంగులు జల్లుకున్నారు. బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచి పెట్టారు.

హనుమకొండ నుండి పరంగల్లుదాకా నేషనల్ హైవే వరకు శ్రీ రమేష్‌బాబు, డా. టి. రాజేశ్వరరావుల నాయకత్వంలో ఎన్టీ ఆర్. మద్దతుదారులు ఊరేగింపు జరిపారు.

నెల్లూరులో బంకు రోడు మీద తెలుగు యువత సభ్యులు, విజయోత్సవ నృత్యం చేశారు. బాణాసంచా కాల్చారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కౌన్సిలర్ డా॥ హెచ్. ఆర్. ఖాన్ మరికొందరు జనతా పార్టీకి రాజీనామా యిచ్చి రాష్ట్రీయ సంజయ్‌మంచ్‌లో చేరారు.

20నే అసెంబ్లీ సమావేశం

(1వ పేజీతరువాయి)

రాష్ట్ర ప్రజానీకానికి, అఖిల భారత ప్రజానీకానికి, నానమస్కారాలు. ఈసందర్భంలో నాజీవితాన్ని, నా సేవలను అఖిల భారతావనికి అంకితం చేస్తున్నాను"

ఈ ఉద్యమానికి అహర్నిశలయిర అమరవీరులకు శ్రీ రామారావు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ప్రజాధిపత్యాన్ని పన్నించి ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పరైన నిర్ణయం తీసుకొన్నందుకు శ్రీ రామారావు కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర శాసన సభ్యుల సోదర భావంతో రక్షణ కల్పించిన కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రివర్గ సహచరులకు అక్కడి ప్రజలకు శ్రీ రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

"జాతీయ ప్రతిపక్ష నాయకులకు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను పత్రికలద్వారా ప్రజలకు తెలిపిన పత్రికల వారికి గూడా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు.

ఎం. ఎల్. ఎ. ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 16:

హైదరాబాదు పాతబస్తీలో ప్రజలు ముఖ్యంగా రోజువారీగా ప్రతికే విడు పేదలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా అక్కడి కర్ఫ్యూని సడలించాలని ఇద్దరు కాంగ్రెసు (ఐ) శాసనసభ్యులు శ్రీ కె: లక్ష్మారెడ్డి, శ్రీ కె. ఆర్. కృష్ణస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కర్ఫ్యూని దీర్ఘకాలం కొనసాగించడం వల్ల ప్రజలెన్నో అవస్థలకు గురవుతున్నారని, చేతివృత్తి రాజేంద్ర నగరులనుంచి పాలు, కూరగాయలు, ఇతర విత్యావసర వస్తువులు పాతబస్తీలోని మార్కెట్లకు చేరడం నిలిచిపోయిందని దీనివల్ల గ్రామాల్లోని రైతులు ఇతర వృత్తిదారులు తమ పనులకు అమ్ముకునే ఎత్తులేక అవస్థపడుతున్నారని, అలాగే నగరంలోని పేదలు కూడా ఈ వస్తువులు దొరక్క ఇబ్బందుకు గురవుతున్నారని వీరు తెలియజేశారు. ఒక వేళ ఈ వస్తువులు దొరికినా అసలు అదాయమేలేని రోజు కూలీలు బాటిని కొనేస్థితిలో లేరన్నారు.

ఇదే పరిస్థితి నిరవధికంగా కొనసాగితే ప్రజలకు విత్యావసర వస్తువులు అప్పుగా ఇవ్వాలని, అలాగే గ్రామీణ వర్గాలకు దియ్యం, జొన్న రోజా ఉచితంగాపంపిణీ చేయాలని వారు కోరారు.

ఫోర్జరీ లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 16

ప్రధాన మంత్రిని, ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావును హత్య చేస్తామని తాము లేఖ వ్రాసినట్లు వచ్చిన వార్తలను, దక్షిణమధ్య రైల్వే మజదూరీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య, వర్క్స్ షాపు బాబు కార్యదర్శి శ్రీ కిరన్ ఒక ప్రకటనలో ఖండించారు.

తాము అటువంటి లేఖ వ్రాయలేదని ముఖ్యమంత్రికి వచ్చినట్లుగా చెప్పబడుతున్న ఆ లేఖ ఫోర్జరీ లేఖ అని వారు తెల్పారు, శ్రీ నాదెండ్ల భాస్కరరావును బర్తరఫ్ చేయవలసిందిగా మాజీ గవర్నర్ శ్రీ రామలాల్‌పై కాంగ్రెస్ (ఐ) దాదాపారాహత్యంగా ప్రవర్తించడంవల్ల ఈ నెల రోజులు ప్రజలు ఎదురానిపాట్లు పడవలసి వచ్చిందన్నారు.

"ధర్మమే-జయించింది"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 16:

శ్రీ ఎన్.టి. రామారావును ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ఆహ్వానించడంపై భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ పి. వి. జలపతిరావు "ధర్మం జయించింది" అని వ్యాఖ్యానించారు.

శ్రీ రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయవలసిందిగా మాజీ గవర్నర్ శ్రీ రామలాల్ పై కాంగ్రెస్ (ఐ) దాదాపారాహత్యంగా ప్రవర్తించడంవల్ల ఈ నెల రోజులు ప్రజలు ఎదురానిపాట్లు పడవలసి వచ్చిందన్నారు.

ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు శాసన సభలో మెజారిటీని నిరూపించుకొనేందుకు, మాజావాణి వోటు, సభ్యులు చేతులు ఎత్తడం, పేర్లు పిలవడం వంటి పద్ధతులు ప్రత్యేక సందర్భాలు ఎర్పాటు చేయడం, రహస్య బాలట్ వంటి పద్ధతులు స్పష్టంగా పేర్కొ

సెన్సారుకట్స్‌కు కారణాలు చెప్పనవసరం లేదు

మద్రాసు, సెప్టెంబరు 14: చలన చిత్రాలలో 'కట్స్'కుగల కారణాలను తెలియచేయవలసిన అవసరం లేదని మద్రాసు హైకోర్టు నిన్న తీర్పు యిచ్చింది.

రామకృష్ణా సినీస్టూడియోస్ వారు నిర్మించిన 'క్రిమినల్ విత్ వీరప్పన్' అనే చిత్రంలో ఒక స్త్రీ నగ్నంగా ఉన్న దృశ్యాన్ని 'కట్' చేయవలసిందిగా సెన్సారు బోర్డు ఆదేశించింది. బోర్డు ఆదేశాన్ని చిత్ర నిర్మాత కోర్టులో సవాలు చేశారు. బోర్డు నిర్ణయానికి కారణాలు చెప్పాలని కోరారు.

చిత్రంలో కొన్ని దృశ్యాలను ఎందుకు తొలగించారో నిర్దిష్టంగా కారణాలు చెప్పవలసిన అవసరం సెన్సారు బోర్డుకు లేదనీ, సెన్సారు బోర్డు సభ్యుల అభిప్రాయాలు కూడా వెల్లడించ నక్కరలేదని న్యాయమూర్తులు శ్రీ ఎస్. నటరాజన్, శ్రీ కె.వెంకటస్వామితో కూడిన డివిజన్ బెంచి తీర్పు యిచ్చింది.

ఈ విషయంలో కొంత వరకు రహస్యాన్ని కాపాడక పోతే సెన్సారు బోర్డు సభ్యులు ఇబ్బందులపడే అవకాశం ఉందని కోర్టు పేర్కొన్నది.

నిర్మాత కోరిన విధంగానైతే సమాజం వ్యక్తిగత కారణాలు తెలపాలని ఇంతకు వుండే ఒక జడ్జి యిచ్చిన అదేతాన్ని డివిజన్ బెంచి త్రోసివుచ్చింది.

ఆ చిత్రంలోని ఆ దృశ్యం ప్రేక్షకులపై దుష్ప్రభావం కలిగిస్తుందన్న బోర్డు అభిప్రాయాన్ని కోర్టు అనుమోదించింది.

పదవీ విరమణ చేసిన వైమానిక దళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ దిల్బాగ్ సింగ్ కొత్త ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ యల్, యం. క్రితేకు ఈ నెల 4 వ తేదీన న్యూఢిల్లీలోని వైమానిక దళ ప్రధాన కార్యాలయంలో స్వాగతం పలుకుతున్న దృశ్యం.

జాతీయ ప్రతిపక్ష నాయకులు మత కలహాలను ఖండించరేం?

హైదరాబాదు, సెప్టెంబరు 16:

వారం రోజులుగా హైదరాబాద్‌లో మున్నెన్నడు ఎరుగని రీతిగా భారీ ఎత్తున మత కల్లోలాలు చెలరేగిన ఎన్నోకుటుంబాలకు పోషణ, ఆస్తి నష్టాలు సంభవించి నప్పటికి నగరంలో మకాం వేసి ఉన్న జాతీయ ప్రతిపక్ష నాయకులు ఈ దురదృష్టకర సంఘటనను ఖండించక పోవడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సంతోషరెడ్డి ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

కోట్ల రూపాయల ఆస్తి తగలబడి పోయి ఎందరో అమాయకులు మతోన్మాదుల కత్తిపోట్లకు బలై మరణిస్తే హైదరాబాద్ నగరంలో గత ఐదురోజులుగా మకాం వేసి, ఉన్న జాతీయ ప్రతిపక్ష నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయి, శ్రీ శరద్ పవార్, శ్రీ చంద్రశేఖర్, కమ్యూనిస్టు నాయకులు ఆ ప్రాంతంలో పర్యటించి, ప్రజలకు మనోస్థైర్యాన్ని మత సామరస్యాన్ని పాటించమని చెప్పి బదులు రామకృష్ణా స్టూడియోపిలో కుర్చొని రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడం కోసం పాట్లు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రజాస్వామ్యంపట్ల వారి అభిమానాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోగలరని ఆయన అన్నారు.

ప్రతి చిన్న విషయాన్ని చిలువలు పలువలుగా చెప్పుకొని భూత అద్దంలో చూపిస్తూ జాతీయ సమస్యగా చిత్రించే ఈ ప్రతిపక్ష నాయకులు ప్రధాని శ్రీమతి గాంధిని విమర్శించడంలో చూపే శ్రద్ధ ప్రజా సమస్యలపట్ల చూపడం లేదని శ్రీ సంతోషరెడ్డి విమర్శించారు.

వీరికి ప్రజాస్వామ్యంలో ఏ మాత్రం విశ్వాసం వున్నా అందు ఒక్క మగూ భారుసుండి అత్యంత మోజారిటీతో ఎన్నికైన శ్రీమతి గాంధిని పార్లమెంటు సుండి తొలగించేవారుకాదని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ అధీనంలో ఉన్న జిల్లా పరిషత్తులను, మున్సిపాలిటీలను శ్రీ రామారావు ప్రభుత్వం ఆప్రజాస్వామిక పద్ధతులద్వారా తొలగించినవుడు మాట్లాడని ప్రతిపక్షాలు అంతర్గత కలహాలతో తెలుగుదేశం పార్టీలో నాయకత్వం మారితే దాన్ని కాంగ్రెస్ జిల్లాగా అభివర్ణిస్తూ గంగవెర్రులెత్తుతున్న ప్రతిపక్షాల పనివర్తనను ఆయన దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో ఉన్న దాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న పాలకులదేనని. ఆనాటి జనతా పార్టీ చేసిన తప్పుడుగుల వలనే ఈ రోజు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ముప్పు ఏర్పడిందని ఆయన అన్నారు.

ప్రజలలో ఆనందోత్సాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 16:

ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు రాజీనామా చేసినట్లు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును గవర్నరును రాజ్‌భవన్‌కు ఆహ్వానించినట్లు వెల్లడి కావడంతో జంటనగరాలలో ఎన్.టి.ఆర్. అభిమానులు వేలాది మంది ఉత్సాహంగా రహస్యవర్గ ఉత్సవాలను ప్రారంభించారు.

ఎన్.ఆర్.కు విజయోత్సాహంగా నగరంలోని అనేక బూదలి ప్రదేశాల్లో, ఆయన అభిమానులు బాణాసంచాప్రేల్చారు. బస్సుల్లోను, సైకిళ్ళు, స్కూటర్లు, మోటార్ సైకిళ్ళకు కార్యకర్తలు జండాలు కట్టుకుని, ఎన్.టి.ఆర్. జిందాబాద్ అంటూ రామకృష్ణా స్టూడియోస్‌కు ఊరేగింపుగా వచ్చారు. దీనిపట్ల ఆర్.టి.సి. క్రాస్‌రోడ్డు, కవాడిగూడా మధ్య వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రామకృష్ణా స్టూడియోసుకు ఎటువైపు నుంచి వెడదామికి ఏ మలుపు ప్రజలు రోడ్డుపైనే నిలబడిపోయారు. పోలీసు, ట్రాఫిక్ నియంత్రణ చేయలేని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ ప్రజలు ఎలాంటి అదుపు తప్పకుండా సంయమనం పాటించారు. స్టూడియోస్ ముఖద్వారం వద్దకు చేరుకొని ఎన్.టి.ఆర్. జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

శ్రీ రామారావు రాజ్‌భవన్‌లో గవర్నరును కలుసుకొని స్టూడియోస్‌కు తిరిగి చేరేవరకు ఆ ప్రాంతమంతా జనంతో కిటకిటలాడిపోయింది. ఆదివారం ఉదయంతో రాష్ట్రంలో నెలరోజులనుండి నెలకొని వున్న రాజకీయ సంక్షోభానికి, గవర్నర్ భరత్ పార్కర్ తెరపడింది.

రాజకీయ అస్థిరత్వం తొలగిపోయినందుకు ప్రజాస్వామ్యానికి ఎంతో ఉపశమనం కలిగినట్లయింది. దుకాణాలు హోటళ్ళలో వ్యాపారం జోరుగా సాగింది. ఈ మధ్య కర్ఫ్యూ, గందరగోళంతో సతమతమయిన జంటనగర వాసులు ఇప్పుడు స్వేచ్ఛా వాయువు పీల్చుకుంటున్నారు

ప్రధాని వ్యాఖ్య

తిరువిరావలి సెప్టెంబరు 16

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎన్ టి. రామారావును ప్రభుత్వం ఏర్పాటు చేయాలనిందిగా ఆహ్వానించి-ట్టు వచ్చిన వార్తను పత్రికా విలేకరులు ప్రధాని శ్రీమతి గాంధి దృష్టికి తీసుకెళ్ళగా 'నేను ఆ వార్తను చూడలేదు. అది నిజమే అయివుండాలి' అని ఆమె నవ్వుతూ అన్నారు.

తిరుపూడు నుండి తిరిగి రాగానే విలేకరులతో ఆమె మాట్లాడారు. తిరుపూడిలో ఆమె రాజ రాజచోళుని పట్టాభిషేక సహస్ర వర్ష ఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీలంకలో తమిళుల హత్యాయత్నాన్ని ప్రపంచానికి అందోళన కలిగించే విషయమని, దీనిని తుదముట్టించవలసి ఉన్నదని అన్నారు.

20 న విజయోత్సాహ ప్రదర్శనలకు పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:

శ్రీ ఎన్ టి రామారావు నాయకత్వంలో మళ్ళీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా దేశమంతా విజయోత్సాహ ప్రదర్శనలు జరపాలని ప్రతిపక్ష పార్టీలు నేడు దేశ ప్రజలకు పిలుపునిచ్చాయి.

ఈ నెల 20 వ తేదీన మొదట భారత బంద్ జరపాలనుకున్నారు దానికిఇప్పుడు దేశమంతటా యూనిటీలు జరపాలని 11 ప్రతిపక్ష పార్టీల నాయకులు ఒక ప్రకటనలో కోరారు

ఇంద్రసేనా రెడ్డి, నరేంద్ర విడుదల

హైదరాబాదు సెప్టెంబరు 16,

భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు శ్రీ ఎ నరేంద్ర, శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిలను నేడు విడుదల చేసినట్లు పోలీసులు తెలియ జేశారు.

కర్నాటకలో

బెంగళూరు, సెప్టెంబరు 16:

శ్రీ ఎన్ టి. రామారావు మళ్ళీ ముఖ్యమంత్రి అయినందుకు వంతాడంగా కర్నాటకలోని తెలుగు వారు మిఠాయిలు పంచి పెట్టారు బాణాసంచా కాల్చారు.

ప్రజాశక్తి ముందు ఏశక్తీ నిలువలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు సెప్టెంబరు 16:

ప్రజాస్వామ్యమే నెగ్గిందని శ్రీ ఎన్. టి. రామారావు నేడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని గవర్నరు ఆహ్వానం పంపిన తర్వాత రామకృష్ణా స్టుడియోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విజయం లభించినందుకు మొత్తం దేశ ప్రజలందరికీ తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

మన ముందు ఉన్న మహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు ప్రస్తుత ఉద్యమంలో పాల్గొన్న వారందరు కలుసుకోవాలని తాము ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రజలు గొప్పగా చూపిన ప్రేమాభిమానాలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలు ఇచ్చిన మద్దతుగా బదులుగా ప్రజాస్వామ్యం పునాదులను స్థిర పరచడానికి, రాష్ట్రంలో స్వచ్ఛమైన, సమర్థవంతమైన ప్రభుత్వం స్థాపనకు తాము అంకిత మవుతామని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమంలో పత్రికలు వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

పార్టీ ఫిరాయింపుల వారిపై గాని వారిని ప్రలోభాలకు గురిచేసిన వారిపైగాని ఎటువంటి ప్రతీకార చర్యలు ఉండకుండా చూడడం తమ ప్రథమ లక్ష్యమని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలమధ్య మతి సామరస్యాన్ని నెలకొనేట్లు కూడా చూస్తామని ఆయన చెప్పారు.

శ్రీ రామారావును ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గవర్నర్ ఆహ్వానించిన తర్వాత జనతా నాయకుడు శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగనంత పెల్లుబికిన ప్రజా చైతన్యం, ప్రజాస్వామ్యం శత్రువులను నైతికంగా దెబ్బతీసిందని వ్యాఖ్యానించారు.

ప్రతిపక్షాలు దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఉద్యమం భారత్ బంద్ పి లు పు సమస్యను పరిష్కరించామని ఈ విజయం చిరకాలం గుర్తుంచుకోదగినదని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమంలో పత్రికలు వహించిన పాత్రను ఆయన ప్రశంసించారు.

టి. డి. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ప్రజలు తమ సాధించిన విజయం ప్రజాస్వామ్య శక్తులు కాంగ్రేసేతర పార్టీలకు మహత్తరమైనదని అన్నారు.

ప్రజాశక్తి ముందు ఈ భూమి మీద మరే శక్తి నిలువజాలదని ఈ విజయం రుజువు చేసినదనీ. ఓటును తిరిగి గుణపాఠం నేర్పినందువలన ఎవరి పైన కూడా ప్రజలు ప్రతీకార చర్యలకు తలపడవద్దని ఆయన చెప్పారు.

జయసింహ

రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. ఎస్. జయసింహను నేడు ఉమ్మడిగా ప్రధాన కార్యదర్శి బదులు స్వీకరించిన శ్రీ రామన్ శ్రీ భాస్కరరావు నేడు రాజీనామా చేసిన వెంటనే వెలుపలి వెళ్ళారు.

అనంతపురంలో గణేశ్ నిమజ్జన

అనంతపురం, సెప్టెంబర్ 16:

పట్టణంలో పెద్దుచోట్ల గణేశ్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ అట్టు కళాశాల నుంచి ప్రధాన వీధుల్లో ఊరేగించి హెచ్. ఎల్. సి. కెనాల్‌లో నిమజ్జనం గావించారు. సుమారు 10 వేల మంది పాల్గొన్నారు. మునిసిపల్ కార్యాలయం వద్ద సామూహిక గీతా పారాయణ. శ్రీకారి పూజ, ప్రవచనం, దంపతుల పూజలు, వేద పఠనం భజనలు జరిగాయి. జగన్నోహన బుర్రకథ బళం వారు బుర్రకథగానం చేశారు. రాజాజీ వీధిలో వర్తకాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. (వి)

పండిత సత్కారం

దోణాకలం, సెప్టెంబరు 16

శ్రీకన్యకాపరమేశ్వరీ ఉన్నత పాఠశాలలో గుడుపూజోత్సవ సందర్భం పురస్కరించుకొని రాజంపేట లాస్తవ్యులు శ్రీ మెంటా పాండురంగయ్యను సత్కరించారు. శ్రీ పాండురంగయ్య ప్రసిద్ధ పద్యములు పఠనా విధానమును పోతామారణముగా వివరించారు. పలికు ప్రధానోపాధ్యాయులు శ్రీ విట్టానారాయణ అధ్యక్షత వహించారు. శ్రీపాణ్యం రామచంద్రయ్య గురు శిష్యులసంబంధాలు "నారు-నేడు" అనుఅంశముపై ప్రసంగించారు. పాఠశాల విద్యార్థి సంఘము తరపున ప్రధానోపాధ్యాయులు ముఖ్యఅతిథిని 116 రూపాయలతో సత్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ రాజాశేషవలే ముఖ్య అతిథిని నూతన వస్త్రములతో సత్కరించారు.

ధర్మవరంలో గురు పూజోత్సవం

ధర్మవరం, సెప్టెంబర్ 16:

కోటా స్కూలునందు శివ బార్డు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. శ్రీరామమూర్తి సహకారంతో "గురు పూజోత్సవం" జరిగింది. పాఠశాలల గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. మునిసిపల్ చైర్మన్ శ్రీ యం, పెద్దయ్య పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పట్టణంలోని వివిధ ఉపాధ్యాయ ప్రతినిధులు చైర్మన్‌ను పూలమాలలతో సత్కరించారు. రిటైర్డ్ టీచరు శ్రీ గడ్డం కృష్ణారావును చైర్మన్ నూతన పట్టుశాలువతో సత్కరించారు. శ్రీయుతులు డి. పాపన్న. సి. పుల్లారెడ్డి, పి. వెంకటస్వామి ప్రసంగించారు. శ్రీ పెద్దయ్య విద్యాభివృద్ధికి. ఉపాధ్యాయ సమస్యలు తీర్చుటకు కృషి చేయగలనని చెప్పారు. తనను సత్కరించినందులకు శ్రీ పక్కిరప్ప ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతాభివందనములు తెలియచేశారు. అనంతరం టి.ఎ. సెంటరు కార్యదర్శి శ్రీ బి. వేమన్న వందన సమర్పణ చేశారు.

విజయవాడలో కాల్పులు: ఒక వ్యక్తికి గాయాలు

విజయవాడ, సెప్టెంబరు 16:



శ్రీ నాదెండ్ల భాస్కరరావు మద్దతు దారైన శాసన సభ్యుడు శ్రీ జయప్రకాష్ సోదరుడు శ్రీ శరత్ యింటిపై నేటి సాయంత్రం ఎన్.టి.ఆర్. మద్దతుదారుల గుంపు ఒకటి దాడి చేయబోయి ప్రయత్నించింది. సోడా సీసాలు విసురుగా పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఒకవ్యక్తి గాయపడ్డాడు.

పోలీసులు గుంపును చెదరగొట్టటానికి మొదట లాఠీచార్జి చేశారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంవల్ల కాల్పులు జరిపారని పోలీసులు చెప్పారు.

ఎన్.టి.ఆర్. మద్దతుదారుల విజయోత్సాహంతో ఎన్టీఆర్ అనుకూల నినాదాలు చేస్తూ నగరమంతా తిరిగారని, శ్రీ జయప్రకాష్ బంధువులకు సంబంధించిన అన్నపూర్ణ థియేటరు, జయప్రకాష్ కార్యాలయం మున్నగు కొన్నిచోట్ల రాళ్ళు విసిరి, కిటికీలు పాడుచేశారని పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. దినేశ్ రెడ్డి చెప్పారు.

కృష్ణలంక, పోరంకి మున్నగు కొన్నిచోట్ల కూడా సోడా సీసాలు విసిరారని పోలీసులు యీ గుంపులను చెదరగొట్టారని ఆయన అన్నారు.

రవీంద్రభారతి కార్యదర్శిగా ప్రసాదరావు

హైదరాబాదు, సెప్టెంబరు 16:

ఆకాశవాణిలో ప్రొడ్యూసర్‌గా పని చేసిన శ్రీ ఎన్. వి. ఎస్. ప్రసాదరావు రవీంద్రభారతి కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో మూడేళ్ళు ఉంటారు. ఈయన యిటీవల ఈ పదవిని స్వీకరించారు. ఈయన రవీంద్రభారతి నిర్వహణ సంఘం కార్యదర్శిగా ఉంటారు.

75 లో హైదరాబాదులో జరిగిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు కార్యదర్శిగా పనిచేశారు. కౌలాలంపూర్‌లో జరిగిన ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక సంస్థలతో విడిక సంబంధం ఉంది. గత మూడేళ్లుగా ఈయన "వ్యవసాయవార్తలు"కు సంపాదకుడుగా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం 80 లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక చేసిన విశ్వభారతీ పిక్చర్స్ "హరిశ్చంద్రుడు" లో ఈయన ప్రముఖపాత్ర వహించారు.

ఎన్టీఆర్‌కు బెంగాల్ వామపక్ష సంఘటన అభినందనలు

కలకత్తా సెప్టెంబరు 16:

నెల్లాళ్ళుగా ఎన్టీ ఆర్. అయన సహచరులు ప్రజా సంకల్పంతో పోరాటం సాగిస్తున్నందుకు నిన్నటి బెంగాల్‌లో అధికారంలో ఉన్న వామపక్ష సంఘటనకు చెందిన కొనిన సభ్యులు వారిని అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు విలేఖరులతో మాట్లాడుతూ. వామపక్ష సంఘటన కొనిన పక్షం కొద్దిసేపు సమావేశమై, ఆంధ్రప్రదేశ్‌లో దగా కోరు ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని, శ్రీ రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా నియమించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించినట్టు తెల్పారు.

ఒవైసీ చర్యవల్ల ముస్లింలకు ముప్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ (ఐ) పక్షనాయకుడు శ్రీ ఒవైసీ సభలో మెజారిటీ తేల్చే వ్యవహారాన్ని నిర్వహించడం ద్వారా యావత్తు ముస్లిముల ప్రయోజనాలకు ముప్పు తెస్తారని జమ్మూ-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ فاروق అబ్దుల్లా హెచ్చరించారు.

అయన ఇక్కడ ఒక విహారంగ సమావేశంలో ప్రసంగిస్తూ. ఈ విషయంలో తాము ఒక ముస్లిమ్‌గా మాట్లాడుతున్నానని చెప్పారు. కాంగ్రెస్ (ఐ)కి ముస్లిములను ఎలా వాడుకోవాలో తెలుసనన్నారు.

సభలో బలపరీక్షను బాయిదా వేసి ఎత్తులను అయన ఖండించారు. మొదట కాంగ్రెస్ సభ్యులతో వచ్చిన వ్యక్తి ఉన్నట్టుండి తనకు రక్షణకోరుతూ వచ్చిందన్నారని, ఇప్పుడు ఒక ముస్లిమ్‌ను కాపాడుకోవాలని అయన విమర్శించారు.

మజ్లిస్ తెల్పుడానికే శాసనసభ సమావేశం ఏర్పాటు చేయబడిందని, అయితే ఆ విషయాన్ని తేల్చకుండా కాలాన్ని ఆలస్యం చేస్తున్నారని అయన తెల్పారు.

కాంగ్రెస్ (ఐ). ప్రధాని శ్రీమతి గాంధి ప్రజాస్వామిక సంస్థలపై విరుచుకుపడుతూ వస్తున్నారని అయన ఆరోపించారు. న్యాయ నిర్వహణ వ్యవస్థ ప్రస్తుతం కాంగ్రెస్ (ఐ) చేతుల్లో ఉన్నదని అయన చెప్పారు.

దక్షిణాఫ్రికా రాజ్యాంగానికి కార్మికుల వైముఖ్యం

డర్బన్, సెప్టెంబరు 16:

దక్షిణాఫ్రికాలో ప్రవేశపెట్టిన కొత్త వర్ణ వివక్ష రాజ్యాంగాన్ని అడ్డు వ్యతంత్రి కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శించాయి.

నల్ల, భారతీయ, శ్వేత జాతీయుల కోసం వేర్వేరు పనలున్న పార్లమెంటుకు ఎన్నికలు జరిగిన కొద్ది రోజుల తర్వాత కార్మిక సంఘాలు ఒక ప్రకటన చేస్తూ కొత్త రాజ్యాంగం ఒక "ఫార్సు" అని వర్ణించాయి.

ఏ ముసుగులో నయినా వర్ణ వివక్ష అమలు చేయడం కార్మికులకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ, ఎంద మందికి పైగా రాజకీయ కార్యకర్తలను ప్రభుత్వం నిర్బంధంలోకి తీసుకోవడాన్ని కార్మిక సంఘాలు ఖండించాయి.

పాతబస్తీలో పగటిపూట కర్ఫ్యూ ఎత్తివేత

హైదరాబాదు, సెప్టెంబరు 16:

పాతబస్తీలోని 14 పోలీస్ స్టేషన్ల పరిధిలో సోమవారం ఉదయం 6 గం.ల నుండి సాయంత్రం 6 గం. ల వరకు కర్ఫ్యూ ఎత్తివేసినట్లు, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి కర్ఫ్యూ అమలులో వుంటుందని పోలీసు కమీషనర్ తెలియజేశారు.

ఆ ప్రాంతాలు దారుల్షిఫా, హుసేనీ ఆలం, మీర్‌చౌక్, కాలాపత్థర్, రెయిన్ బజార్, చత్రినాక, మొగల్ పురా, జహీరాపురా, వంజీర్‌గంజ్, కామాటిపురా, చంద్రానగర్, భవానీనగర్, తప్పా ఫజల్రా, మంగల్‌హాట్,

పై 14 ప్రాంతాలలో రాత్రి పూట కర్ఫ్యూ అమలులో వుంటుంది.

పగటిపూట కర్ఫ్యూ పూర్తిగా ఎత్తివేసిన పాతబస్తీలోని 12 ప్రాంతాలలో రేపు రాత్రి 10 గం. ల నుండి మంగళవారం ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ అమలులో వుంటుంది. ఆ ప్రాంతాలు యిమ్: నాంపల్లి, బేగం బజార్, హుసేన్‌నగర్, షా ఖనాత్ గంజ్, అసీఫ్‌నగర్, బహదూర్‌పురా, దారుల్ షిఫా మూసాపేట సైదాబాదు, మలక్‌పేట, పంజాషీనగర్ అన్వర్ గంజ్.

నగరంలోని త్యాగరాయ గాన సభలో ఈ నెల 8 వ తేదీన సభలో ప్రొఫెసర్ పి. యస్. శాస్త్రిని సన్మానిస్తున్న వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ యం. వి. రామశర్మ.

తప్పక చదవండి!

భారతి

సాహిత్య మాసపత్రిక

తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబం

ఇప్పుడు అనేక ఆకర్షణీయమైన మార్పులతో వెలువడుతోంది.

విడి ప్రతి: రూ. 4-00

అంధ్ర క్రిస్టియన్ కాలేజి అఫ్ లా

గుంటూరు.

డే అండ్ ఈవెనింగ్ కాలేజి

1984—85 విద్యా సంవత్సరంలో డే అండ్ ఈవెనింగ్‌కోర్సులు బి.ఎల్ (3సం.లు) బి. టి. ఎల్. (2 సం.లు) డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తులు 15—10—1984లోగా ఈదిగువ సంతకపు దారునికి అందవలెను.

దరఖాస్తు పారములను కళాశాల ఆఫీసులో రు. 10లు చెల్లించి పొందవచ్చును.

కనీస అర్హతలు:

1. గుర్తింపబడిన యూనివర్సిటీ నుంచి ఆర్ట్సు, సైన్సు లేదా కామర్సులో ఒక బాచిలర్స్ డిగ్రీ.

2. అర్హత నిచ్చే పరీక్షలో సగటున 40 శాతం మార్కులు వచ్చి యుండవలెను డే కోర్సుకు అభ్యర్థుల వయసు 30 సం.లకు మించరాదు.

గమనిక: ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు మార్కులు, వయసు సరిపోతులోనడలింపు మాసబడును.

ప్రొఫెసర్: ఆర్. ఆర్. లామ్బ్
M.A. (Litt); M.A.M.Ed. BL.M
ప్రిన్సిపాల్, & కరస్పాండెంట్.

కృతజ్ఞతాంజలి

కళా—సాహితీ ప్రియులు, సంఘ సేవకులు, వ్యాపారదక్షులు

శ్రీ బొండాడ

వెంకట రాధారమణ గుప్త గారికి

50 వసంతాలు నిండిన సందర్భంగా 11-9-84 న పంకొల్లులో వైభవంగా జరిగిన స్వర్ణోత్సవ వేడుకలో స్వయంగా పాల్గొని శోభాయమానం చేసి, రాలేక శుభాకాంక్షలు పంపి ప్రేమాభిమానాలు వ్యక్తం చేసిన అసంఖ్యాక ఆత్మీయ బంధుమిత్రులకు, ఆప్తపరిజనానికి, హితులకు, శ్రేయోభిలాషులకు, స్థానిక సంఘాలకు—వ్యాపారసంస్థలకు, కళాకారులకు, సాహితీ సమితులకు మరియు అందరికీ ఇదే మా హృదయ పూర్వక ధన్యవాదాలు!

రాజోలు

మోహన్ గుప్త • సుజాత చంద్ర • లక్ష్మీకాంతారావ్ విజయ

ఆప్తీయ బంధుమిత్రులు-శ్రేయోభిలాషుల అభినందనలతో.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

మందులకు లొంగని మలేరియా దోమలు

బిస్టేన్, సెప్టెంబరు 16 మలేరియా దోమల మందులకు లొంగ లేదని ప్రఖ్యాత ఆస్ట్రేలియన్ ప్రొఫెసరు శ్రీ చెస్టర్సన్ హెచ్చరించారు. ఇటీవల ఇండోనేషియన్ క్వీన్స్‌లాండ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఇక పదేండ్లలో ఇప్పటి కంటే దోమకాటు వ్యాధులను బాగా పెరుగుతూ వచ్చిందని తెలిపారు.

ఆఫ్రికా ప్రపంచంలో 15 కోట్ల మంది ఈ వ్యాధికి గురవుతున్నారని అన్నారు. కొన్ని లక్షల మంది పిల్లలు ఈ వ్యాధితో మరణిస్తున్నారని చెప్పారు. శ్రీలంక, బార్బడోస్‌లలోలాగే మళ్ళీ ఈ వ్యాధి సోకుతోందని తెలియ జేశారు. దీనితో ఆఫ్రికాలోని పుడుగులమందులనుకూడా ఈ మలేరియా దోమలను ధ్వంసం చేయలేక పోతున్నవని, ఇండ్లకు దిడిటి మళ్ళీ కార్యక్రమాల అమలులో బాలా ఇబ్బందులు ఎదురవుతున్నవని వివరించారు. పిల్లలు బాలక మలేరియా వికోదక టీకాలు గురించి పరిశోధనలో ఆశాజనకంగా జరుగుతుందని. అయినా శాస్త్రవేత్తలు అలాగానే వున్నారని చెప్పారు.

నిర్ణీత సమయానే లోక్‌సభ ఎన్నికలు

విజయ్. సెప్టెంబర్ 16

లోక్‌సభ ఎన్నికలు జరుపవలసిన సమయంలోనే జరుగుతాయని, అ తరువాత 6 నెలలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ఏ.ఐ.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ గాంధి యిక్కడ చెప్పారు.

భువనేశ్వర్‌కు బయలుదేరి వెళ్ళడానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లాను లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు. ఎం. పి. సి. సి (ఐ) మాజీ అధ్యక్షులు శ్రీ రామగోపాల్ తివారీ శ్రీ శుక్లాను పార్టీలో చేర్చుకోవాలని సిఫార్సు చేసినట్లు శ్రీ రాజీవ్ గాంధి చెప్పారు.

జంటనగరాల ఆయిల్ ఇంజిన్ వ్యాపారుల సంఘం

హైదరాబాదు, సెప్టెంబరు 16:

జంట నగరాల ఆయిల్ ఇంజిన్ వ్యాపారుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు: కళా సుబ్బారావు, ఉపాధ్యక్షులు: బి. ఎం. పటేల్, కార్యదర్శి: సురేంద్రగోగే, సంయుక్త కార్యదర్శి: ఏ. మహాపాల్‌రెడ్డి, కోశాధికారి: మనీల్ కుమార్, జె. కోఆర్డినేటర్. మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

కళ్ళజోడు పోటీ

ప్రకటనదారులకు మంచి అవకాశం

రాజకీయాలకు సాంఘిక వ్యవస్థ, విధి తీరుతెన్నులు మారుతున్నవి. మారుతున్న కారణములకు అనుగుణంగా విధిగా సంబంధాల గల్గి తగు సమాచారము నేరుగా - మటులో క్లిష్టత, త్రిపుట, భయం అధికమవుతున్నవి. వధువరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. ఉద్దేశ్యతోనే ఆంధ్ర పత్రిక (దిన పత్రిక) లో వధువరులను కల్గిన ఒక ప్రకటనల పేరకను ప్రచురిస్తున్నాము... మామూలుగా అయ్యేఖర్చులపై 50% రాయితీతో అంటే మామూలు సంగ్రహ ప్రకటనలకు లైనుకు రు 6/- బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున చెల్లించ వలసుంటుంది (లైనులో సుమారు 13-14 అక్షరములు ఇమడగలవు)

నాలుగు లైన్లకు తక్కువ లేకుండా ప్రకటన వుండాలి.

ఈ ప్రకటన విషయము + చిరునామా మనీ ఆర్డరు/డ్రాఫ్ట్ ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరు కొరకు అదనంగా రు 5/- చెల్లించాలి.)

ఆంధ్రపత్రిక

గాంధీనగరం. విజయవాడ-3

లేదా

బషీర్‌బాగ్. హైదరాబాద్-29కు పంపవచ్చును.

సినీ మాకబుర్లు

"ధన్య జీవులు" సంగీతాబెహల్, సితార, ఆర్. సి. వి. రెడ్డి, బి. నారాయణ.

'సంగీత సామ్రాట్'గా అక్కినేని

తమిళకోడ్డి బాలుబ్యాల మోత, అతి పుడు గగుర్పాటుతో నిండిన సంగీతానికి బదులు దక్కని సంప్రదాయసిద్ధమయిన సంగీతం, నృత్యం మేళవింపులతో ప్రేమ రస ప్రధానమయిన కరమ క్యామరా పిలింప్ బాబు వెండితెర కెక్కిస్తున్నాడు. అక్కినేని, జయప్రద ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

జయప్రద — జయమాలిని నృత్య సంగీత పోటీ యిందులో ఒక అతర్ఘట్టం. చిత్రంలో 9 పాటలున్నాయి. రికార్డులు మార్కెట్‌లో విడుదలయాయి. నాలుగు పాటలు చిత్రీకరించారు. దేవీ లావణ్య ఇందులో నాట్యరంగప్రవేశంగావిస్తుంది.

అక్కినేని — సరిసింహ రాజా మధ్య సంగీత పోటీ బాగా ఆకర్షిస్తుందని నిర్మాతలు చెబుతున్నారు. చిత్రంలో యింకా గుమ్మడి దూళిపాళ, రామకృష్ణ నటించారు.

రమేష్ నాయుడు సంగీతం, కృష్ణ మూర్తి రాజు స్వతంత్రదర్శకత్వం, సింగీతం దర్శకత్వం నేరపిన ఈ చిత్రం ముగింపు దశలో వచ్చింది. సమర్పణ: ఎన్. వి. రెడ్డి. నిర్మాత కె.శ్యామలమ్మ. ఈ చిత్రం అక్టోబరు నెలలో విడుదల కాగలదని తెలిసింది.

అభిమన్యుడు

తియ్యని పాటలతో, విగుపైన కదలతో బలమయిన సన్నివేశాలతో చిరస్మరణీయ అనుభూతి కలిగించగల పాంఘిక చిత్రం 'అభిమన్యుడు'. యువచిత్ర కంబైన్స్ వారి ఈ చిత్రం నగరంలో వి సెంట్రల్, అంబలి, కోణార్క్, భీమహాల్, మీరా డీలక్స్ థియేటర్‌లలో విడుదలయినది.

కోటేశ్వరరావు, మురళీమోహన్, అల్లా రామలింగయ్య, జె. వి. సోమయాజులు, రాధిక, విజయశాంతి, సిల్క్ స్మిత నటించిన ఈ చిత్రానికి నిర్మాత కె. మురారి, దర్శకుడు: దాసరి నారాయణరావు.

ఒరియా సినీమా:

ఒరిస్సా రాష్ట్రంలో సంవత్సరానికి కేవలం పదిహేనుకి మించకుండా తెలుగు చిత్రాలు నిర్మించబడుతాయి. యీ టైటిల్స్ తెలుగు చిత్రాలలో వాళ్ళు నిర్మించింది అంటా కలిపి నూట ఇరవైఏడు చిత్రాలే, ఒక్క 1983 సంవత్సరంలోనే తెలుగులో నూటఏడు చిత్రాల్ని (ఇరవై ఆరు డబ్బింగ్ చిత్రాలు) నిర్మించారు. కాని ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశవైపుకి అడుగు పెట్టిన ఒరిస్సా చలన చిత్ర పరిశ్రమకు చెందిన వాస్తవం ఇది.

ఉద్దండుడు

శ్రీ సత్యచిత్ర వారి "ఉద్దండుడు" రాజధానిలో సుందరం, మీరా ప్రశాంత్, తిరుమల, భీష్మహాల్ థియేటర్లలో ప్రదర్శింపబడుతున్నది. కృష్ణ, సుమలత, ప్రభాకరరెడ్డి, గుమ్మడి మున్నగువారు నటించిన ఈ చిత్రానికి నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ. దర్శకుడు పి. సాంబశివరావు. సంగీతదర్శకుడు శ్రీ లింగరాజు. ఛాయాచిత్ర.

ఉగ్ర రూపం

జయభారతి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి తొలిచిత్రం "ఉగ్రరూపం" జంటనగరాలలో సుందర్శన్ 70, చిత్రాణి, మీరా డీలక్స్, సత్యం, లత, కోణార్క్ థియేటర్లలో ప్రదర్శిస్తున్నారు. దర్శకుడు రోసిరాజు, నిర్మాత ఎస్. ఆర్. హనుమంతరావు. ఇది అప్రూవ్ ఎంటర్ ప్రయిజెస్ వారి పిడుగులు. కారది, శివకృష్ణ తదితరులు నటించిన ఈ చిత్రంలో నగ్న ప్రధాన ఇతివృత్తం. ముగింపులో కారద మహోగ్ర రూపం ధరించి తన భర్త హత్యకు ప్రతీకారం తీర్చుకుంటుంది.

భారతంలో శంఖారావం

సంప్రదాయంగా వస్తున్న వాక్పాటవాన్ని సూత్రాలను లోనికి తీసిన శేతినేనిపిక్చర్స్ వారి "భారతంలో శంఖారావం" జంటనగరాలలో సంధ్య 70, రాజేశ్వరి, సత్యం థియేటర్లలో విడుదలయింది. కృష్ణంరాజు, జయసుధ, రాజేష్, సూర్య, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి మున్నగువారు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు వి. కాస్కర్ రావు, నిర్మాత ఆర్. శేతినేని. సంగీతం దాసు గోపీకృష్ణ సమకూర్చారు. కర్తవ్యబద్ధుడైన ఉన్నత పోలీసు అధికారి, అదే కాలంలో పిలిమ్ మాఫియా కార్యకలాపాలు. మత కలహాలు ఇందులో ముఖ్య సన్నివేశాలు. ముగింపులో ప్రేక్షకులకు ఇచ్చిన సందేశం ఒక ప్రత్యేకత.

సురేష్ ప్రొడక్షన్స్ మాంగల్య బలం

సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ "మాంగల్య బలం" చిత్రాన్ని హైదరాబాదులో నిర్మిస్తున్నది. శోభన్‌బాబు, జయసుధ, రాధిక, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, రాజ్యలక్ష్మి తదితరులు నటిస్తున్నారు. దర్శకుడు దాసరి సుబ్బారావు, నిర్మాత రామానాయుడు. మూడు షెడ్యూల్స్‌తో నిర్మాణం పూర్తవుతుంది.

కల్చరల్ సంస్థల సమావేశం

ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ అధ్యక్షతన 60 సాంస్కృతిక సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశమై నూతన ముఖ్యమంత్రి శ్రీ భాస్కరరావు మంత్రివర్గానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సివి గాయక గాయకుల సంఘం కన్వీనర్ శ్రీ బాలపోచయ్య, ఏలిం కౌన్సిల్ కన్వీనర్ శ్రీ సత్యానంద్ ఘంటసాల సంగీత శాంద్రం కార్యదర్శి శ్రీ ఎన్. వి. ఆర్. నాయుడు, సి. ఎస్. ఆర్. మెమోరియల్ కల్చరల్ సర్కిల్ సహాయ కార్యదర్శి శ్రీ పెంటయ్య రాష్ట్ర కళానికేతన్ కార్యదర్శి శ్రీ శంకరరావు రాష్ట్ర ఫిలిం కల్చరల్ గిల్డు అధ్యక్షులు శ్రీ ఎం. కె. రెడ్డి, రాష్ట్ర యువజన సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ ఎ. అనూరి రెడ్డి రాష్ట్ర అవుత్సాహిత కళాకారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసి ద్రోణంరాజు తెలుగు ఫిలింనగర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ ప్రకాష్‌రెడ్డి శ్రీ జి. నర్సింగ్‌రావు, రాష్ట్ర జానపద కళా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఛిమాచారి, శ్రీ జి. నర్సయ్య, అక్కినేని ఆర్ట్ థియేటర్స్ కార్యదర్శి శ్రీ కె. నీలకంఠరావు తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలో సాంస్కృతిక రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రముఖ చలనచిత్ర సంగీత దర్శకులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు కృతివల్ల ప్రసిద్ధ సంగీత పాత్ర అయన కుటుంబానికి తెలియజేశారు. శ్రీ పెండ్యాల మృతి చలనచిత్ర రంగానికి తీరనిలోటు అని ఎలుపురు అన్నారు.

విజయకృష్ణా సినీ ఫాన్స్ అసోసియేషన్

హిందూపురంలో ఇటీవల విజయకృష్ణా సినీ ఫాన్స్ సంస్థవారు క్రీడి వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ వరదరాజులు, ఉపాధ్యక్షులు: శ్రీ వి.వి. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి ఎల్. మూర్తి, ట్రెజరర్: శ్రీ అశ్వద్ధనారాయణ, జాయింట్ సెక్రటరీ: శ్రీ సాగరాజు, సలహాదారు: శ్రీ వి. వి. రాజులు.

ఇళయరాజా, ఎస్.పి. లకు సగరంలో సన్మానము

"ది మ్యూజిక్ గ్రూప్" అనే సంగీత సంస్థ ఈ నెల 23 న భారీస్థాయిన సంగీత కార్యక్రమం నిర్వహిస్తుంది. జాతీయ అవార్డు గ్రహీతలు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం. శ్రీ ఇళయరాజా లకు సన్మానం జరుగుతుంది. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ పాటల పోటీలు 16 వ తేదీన జరుగుతాయి. శ్రీ ఇళయరాజా 23 వ బహుమతిప్రదానం గావిస్తారు.

వనపర్తి సాహిత్య వేదిక

వనపర్తి, సెప్టెంబరు 16:

స్థానిక 'సాహిత్య వేదిక' ఇటీవల నిర్వహించిన సాహితీ కార్యక్రమానికి శ్రీ సత్యన్న సభాధ్యక్షత వహించాడు. ముఖ్య అతిథిగా శ్రీ పర్వతరాజు పాల్గొన్నారు. "ప్రాచీన సాహిత్యంలో ఎదిన ముఖ్యాలు" శీర్షికపై శ్రీ పల్లా నారాయణ శర్మ ప్రసంగించారు. అనంతరం ఏర్పాటైన కవి సమ్మేళనంలో సర్వశ్రీ జి. పుల్లయ్య, సత్యన్న, జ్ఞానేశ్వర్, ప్రభాకర్ ఎస్, చిట్టయ్య, ఉమ్మెత్తల, జనశ్వాల తదితరులు స్వీయకవితలు వినిపించారు.

నిజామాబాదులో జేసీ వారోత్సవాలు

నిజామాబాద్, సెప్టెంబరు 16:

నిజామాబాదు జేసీ వారోత్సవాలను జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ తలవతి ప్రారంభోత్సవం చేశారు. జేసీ అధ్యక్షులు డి. వెంకయ్య అధ్యక్షత కార్యక్రమ ప్రాముఖ్యతను డా॥ రామమోహన్ రెడ్డి వివరించారు, అంతకు ముందు జేసీలు జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు, జాతీయసమైక్యతను వివరిస్తూ కరపత్రాలు పంచారు. శ్రీ రాజగోపాలి సందేశ సమర్పించారు. శ్రీ సంగమేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

చిత్రసమీక్ష

కొత్త దంపతులు

[illegible] అనురాగ బంధమే జీవన సత్య మీవ మార్గం. ప్రేమ వివాహ పెళ్ళా, పెద్దల చేసిన పెళ్ళయినా మనలం కావడానికి కారణమేదే. ఈ పంచే కాన్సెప్టు చక్కగా చిత్రించిన సినీమా శ్రీ మహాలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి 'కొత్తదంపతులు'.

రాజా (బాబ్బాగ్ అనువాడు. ఒక క్రమం చేయు పంపుల్లో ఉద్యోగి. కారు డ్రైవింగ్ నేర్చుటంతో రాజా, జాతీ మధ్య పరిచయం ప్రేమకు దారి తీస్తుంది. జాతీ డ్రైవ్ పుత్రులాలు. కలవారి బిడ్డ. జాతీ తండ్రి పెళ్ళి వివాహానికి అంగీకరించడు. రాజా, జాతీ రిజిస్టర్ పెళ్ళి చేసుకుంటారు.

రాజు, లక్ష్మి వివాహం పెద్దల ఆశీర్వాదంతో జరుగుతుంది. లక్ష్మికి మర్యాదలతో పిల్లలని మించిన ఆలోచనలు ఎక్కువ. సంతృప్తి. జాతీ ధనవంతుల కుటుంబం నుండి వచ్చినా, తన కష్టాలలో పాలు పంచుకోడానికి సిద్ధ పడింది. కష్టతండ్రి తన కుటుంబం పై పగ బట్టాడు. రాజా ఉద్యోగం కోసం ఎక్కడికి వెళ్లినా అడ్డు వుల్లు పెడుతున్నాడు. జాతీ గర్భవతి కూడా అవుతుంది. ప్రమాదకర పరిస్థితిలో జాతిని ఆసుపత్రిలో చేరుస్తారు.

రాజు, లక్ష్మి ఇంట తగాదా పడరాదు, లక్ష్మి పుట్టింటికి వెళ్ళిపోయింది.

కొత్త దంపతుల పంచిన సాగరంలో తుఫాను చెలరేగింది. ఈ తుఫాను మధ్య వారిజీవం ఎలా వుంది? వారిక సన్నివేశంలో చూడవచ్చు.

ఉల్లాసం కలిగించే చక్కని కుటుంబ కథా చిత్రాలను నిర్మించడంలో ఆరితేరిన శ్రీ. వాసుకు వందనాలు చేరుతుంది. ఆ పేరును అయన ఈ చిత్రంలో కూడా నిలబెట్టుకున్నారు.

పాటలే, సుందరి, పూర్ణిమ, తులసి కొత్త దంపతులుగా ఆయా పాత్రలలో జీవించారు.

ఆలీ రచుండర్ అనంతరావుయ్యగా నిజ శ్రీరాం, కాస్త్రిగా మంత్రి వేలు కనువిందు చేస్తారు. శ్రీనివాసరావు, రాధి కొండలరావు, పిడ్డి రంగారావు, అన్నపూర్ణ ఇతర పాత్రలు పోషించారు.

ఈ చిత్రానికి మాటలు సత్యానంద్, పాటలు—చంద్రబోస్, సంగీతం చక్రవర్తి.

నాయుని మహేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం గవర్నమెంట్ ద్వారా విడుదల.

— ఎం. ఎల్. రెడ్డి

మంగిపూడివారి రామాయణ ప్రవచనం

హైదరాబాదు, సెప్టెంబర్ 16

కొత్తపల్లకుంట శ్రీ సీతారామాంజనేయ సరస్వతీ దేవస్థానంలో ప్రతిసాయంకాలం 6.00 నుండి 6.30 వరకు వేదాంతశాస్త్ర ప్రవీణ శ్రీ మంగిపూడి సుబ్రహ్మణ్య శాస్త్రి శ్రీ మద్వాల్మీకి రామాయణ పురాణ ప్రవచనం ఆక్టోబరు 10 వ తేదీ వరకు చేస్తారని కార్యనిర్వహణాధికారి శ్రీ వి. విశ్వేశ్వరి, పండిత గోరి రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.

దరఖాస్తులు కోరబడుచున్నవి

నిర్వాహకులు విద్యార్థులకు విజ్ఞప్తి అవకాశం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ కాలేజీలో పెంబరు నెలకు 650రు జీతం గల ఉద్యోగాలలో నిరుద్యోగ బలహీనులు గాక స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, మధ్యమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించబడు ఆగ్రికల్చర్ పరీక్షలకు హాజరు కాబడిన విద్యార్థులు, విద్యార్థులకు ఉపయోగ పడేవిధంగా పోస్టల్ ద్వారా క్షణ లభ్యమవుతుంది. కావలసిన విద్యార్థులు ఈ తరువాత నుండి డిగ్రీ పాస్ తేదీలలో. క్షణ పొందక పరిచిన వారు 10 రోజులలోగా ఈ క్రింది అడ్రసుకు వివరాలు 50 పైసల పోస్టేజీ స్టాంపులనుపంపి దరఖాస్తు ఫారం వివరాలను పొందవచ్చును.

Director, Andhra Technical Examinations training Centre, Chilakaluripet.522616. Guntur Dt. (A.P)

కలువపూలు

సెప్టెంబర్ 1-15

సంచిక వెలువడినది

ఇందులో....

ఆడవారూ — ఆరోగ్యం; వొళ్లు తగ్గాలంటే; కుట్టుపని; మీరూ మీ బుద్ధీ; ఇంచక్కా నాగది; గర్భస్రావం స్త్రీపట్ల నేరమా? నేటి సాహిత్యంలో సెక్స్ - చర్చా వేదిక; అమితాబ్; తారావళి; అమెరికా రాజకీయాలలో పెరారో....

మొదలైన వ్యాసాలు, శీర్షికలతోపాటు

మరచిపోకు నేస్తం } సీరియల్సు
మౌనరాగం }
ఆత్మ సౌందర్యం } కథలు
నాన్నా నాన్నా }

యింకా కవితలు, కార్టూనులు, చెణుకులు మొదలైన శీర్షికలతో, బాబోవు ఎన్నికలలో అమెరికా వైస్ ప్రెసిడెంట్‌గా పోటీ చేయనున్న జెరాల్డిన్ పెరారో ముఖచిత్రంతో వెలువడినది.

విడి ప్రతి వెల: రూ. 1.50.